జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 286 విశాఖపట్నం | శుక్రవారం 02 జూలై 2021 | 8 పేజీలు | వెల : 5.00

# బీమా పూర్తి ఖర్చు బాధ్యత ప్రభుత్వానిదే:సిఎం జగన్



తాడేపల్లి,జులై 01, ప్రజాపాలన ప్రతినిధి: నూతన మార్గదర్శకాలతో కూడిన 'వైఎస్‌ఆర్ బీమా' పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వర్చువల్‌గా ప్రారంభించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారందరికీ వర్తించే ఈ పథకం కింద కుటుంబ పోషకులు సహజ మరణం పొందినా, ప్రమాదవశాత్తు చనిపోయినా పరిహారం అందేలా వైఎస్సార్ బీమా పథకానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానని, రూ.5లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారిని ఆరోగ్యశ్రీలో చేర్చామని తెలిపారు. వేయికి పైగా రోగాలను గుర్తించి ఆరోగ్యశ్రీలో చేర్చామని, కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా అమలు చేస్తామని సీఎం జగన్ పేర్కొన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా 'వైఎస్‌ఆర్ బీమా' అమలు చేస్తామని, 155214 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 'వైఎస్‌ఆర్ బీమా'పై సందేహాలు నివృత్తి చేసుకోవాలని సీఎం జగన్ తెలిపారు. 18 నుంచి 50 ఏళ్ల వ్యక్తి సహజ మృతికి రూ.లక్ష సాయం,18 - 70 ఏళ్ల వ్యక్తి ప్రమాదంలో మరణించినా, అంగవైకల్యానికి రూ.5లక్షల బీమా అందిస్తామన్నారు. పేద కుటుంబాలపై భారం పడకుండా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. ఈ పథకం నుంచి 2020 ఏప్రిల్ నుంచి కేంద్రం తప్పుకుందని, పేదలకు మేలు చేయాలని మొత్తం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

బీమా చెల్లింపునకు అయ్యే పూర్తి ఖర్చు బాధ్యత ప్రభుత్వానిదేనని, 2021-22 ఏడాదికి 1.32కోట్ల పేద కుటుంబాలకు రూ.750 కోట్లతో బీమా కల్పిస్తామని తెలిపారు. ఇప్పటివరకు రెండేళ్లలో మొత్తం రూ.1,307 కోట్ల మేర బీమా రక్షణ అమలులో ఉందని తెలిపారు. బ్యాంకులతో సంబంధం లేకుండా 'వైఎస్ఆర్ బీమా' అమలు చేస్తామని,155214 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 'వైఎస్‌ఆర్ బీమా'పై సందేహాల నివృత్తి చేస్తామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాలకు పూర్తి బాధ్యతలు అప్పగించామని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

# ట్యాక్స్ బేస్ రెట్టింపు అయింది:సీతారామన్



న్యూఢిల్లీ,జులై 01, ప్రజాపాలన ప్రతినిధి:ఇండియాలో సుమారు మూడు దశాబ్దాల తర్వాత తీసు కొచ్చిన అతిపెద్ద ఆర్థిక సంస్కరణ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ). ఇది తొలిసారి అమలై నాలుగేళ్లవుతోంది. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. పన్నుల వ్యవస్థ స్థిరత్వానికి చేసిన ఈ ప్రయత్నంలో చాలా వరకూ సవాళ్లను అధిగమించినట్లు ఆమె చెప్పారు. జీఎస్టీ అమలు ప్రారంభమైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ ట్యాక్స్ బేస్ రెట్టింపైనట్లు తెలిపారు. అంతకుముందు 66.25 లక్షలుగా ఉన్న ట్యాక్స్ బేస్ ఇప్పుడు 1.28 కోట్లకు చేరినట్లు నిర్మల వెల్లడించారు.తాజాగా వరుసగా ఎనిమిదో నెల కూడా జీఎస్టీ వసూళ్లు రూ.లక్ష కోట్లు దాటడం గమనార్హం. ఏప్రిల్‌లో అయితే అత్యధికంగా రూ.1.41 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. జీఎస్టీని అమలు చేయడంలో సహకరించిన దేశ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. ఈ కొత్త పన్ను విధానం వల్ల ఏకీకృత మార్కెట్, పన్ను మీద పన్ను విధానం తొలగింపు, వస్తుసేవల్లో పెరిగిన పోటీతత్వం వల్ల ఆర్థిక వృద్ధి వేగం పెరిగిందని ఆమె వెల్లడించారు.

## ఈ ఏడాది 15 లక్షల మంది పేదలకు ఇళ్లు: కొడాలి నాని



గుడివాడ: రాష్ట్రంలో ఈ ఏడాది 15 లక్షల మంది పేదలకు ఇళ్లు కట్టించాలనే సంకల్పంతో నేటి నుంచి ఈ నెల 4 వరకు శంకుస్థాపన కార్యక్రమాలు ప్రారంభించామని పౌర సరాఫరాలశాఖ మంత్రి కొడాలి నాని అన్నారు. లబ్ధిదారుల నుంచి అపూర్వ స్పందన వస్తోందన్నారు. వైఎస్సార్ బీమా పేదలకు ఒక వరమని.. వైఎస్సార్ బీమాలో మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి అందిస్తోందని మంత్రి పేర్కొన్నారు.రాష్టంలో అభివృద్ధి, సంక్షేమం శరవేగంగా జరుగుతుంటే చంద్రబాబు నిరసన దీక్ష చేస్తున్నారని.. చంద్రబాబును పిచ్చి ఆస్పత్రిలో చేర్పించాల్సిన అవసరం ఉందని మంత్రి కొడాలి ఎద్దేవా చేశారు. ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సుభిక్షంగా ఉన్నారన్నారు. ఈనెల 5 నుంచి కృష్ణా జిల్లాలో సాగునీరు విడుదల చేస్తామని మంత్రి కొడాలి నాని వెల్లడించారు.



## పాపికొండల విహారయాత్ర ను ప్రారంభించిన అవంతి

తూర్పుగోదావరి : గత 21 నెలలుగా నిలిచిపోయిన పాపికొండల విహారయాత్ర తిరిగి ప్రారంభమైంది. గోదావరి నదికి హారతి ఇచ్చి పాపికొండల విహారయాత్ర ను పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ ప్రారంభించారు. పాపికొండల విహారయాత్రకు వెళ్లే టూరిజం బోట్ల ట్రయిల్ రన్‌లో మంత్రి అవంతి పాల్గొన్నారు. కచ్చులూరు దుర్ఘటన, కొవిడ్ పరిస్థితుల కారణంగా పాపికొండల టూరిజం 21 నెలలుగా నిలిపి వేసినట్లు మంత్రి తెలిపారు. రేపటి నుంచి పాపికొండల బోటింగ్‌కు బుకింగ్స్ ప్రారంభం అవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా గండిపోచమ్మ అమ్మవారిని మంత్రి దర్శించుకున్నారు.

# చెన్నై-బెంగుళూరుల మధ్య తగ్గనున్న దూరం



పలమనేరు (చిత్తూరు జిల్లా): చెన్నై నుంచి బెంగళూరుకు మూడు గంటల్లో వెళ్లొచ్చు. బెంగళూరు నుంచి చెన్నైకి అంతే సమయంలో తిరిగి రావచ్చు. ప్రస్తుతం ఈ రెండు మహా నగరాల మధ్య ప్రయాణ సమయం 6 గంటలు ఉంటోంది. ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో ప్రయాణ సమయం మూడు గంటలకు తగ్గనుంది. కర్ణాటకలోని హొసకోట నుంచి తమిళనాడులోని శ్రీపెరంబదూర్ వరకు 262 కిలోమీటర్ల మేర 8 లేన్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

రూ.17,900 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులను నాలుగు దశల్లో చేపట్టనున్నారు. ఫేజ్ 1లో హొసకోట నుంచి కర్ణాటక బోర్డర్ వరకు, ఫేజ్ 2లో వి.కోట నుంచి గుడిపాల వరకు, ఫేజ్ 3లో గుడిపాల నుంచి కాంచీపురం వరకు, ఫేజ్ 4లో కాంచీపురం నుంచి శ్రీపెరంబదూర్ వరకు రహదారి విస్తరణ పనులు చేపడతారు. ఇందులో భాగంగా మన రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా వెంకటగిరి కోట నుంచి గుడిపాల మండలం వరకు చేపట్టే ఫేజ్ 2 పనులకు కేంద్రం తాజాగా రూ.4,129 కోట్లను కేటాయించింది.

ప్రస్తుత ప్రయాణమిలా..

బెంగళూరు నుంచి చెన్నై మధ్య ప్రయాణించాలంటే రెండు మార్గాలున్నాయి. ఓ మార్గం బెంగళూరు నుంచి హసూరు, క్రిష్ణగిరి, వేలూరు మీదుగా (ఎన్‌హెచ్ 75) 350 కిలోమీటర్ల మేర ఉంది. రెండో మార్గం కోలారు, చిత్తూరు, వేలూరు మీదుగా 330 కిలోమీటర్లు (పాత ఎన్‌హెచ్ 4). ఈ రెండు మార్గాల్లో వాహనాలు సగటున గంటకు 60 కి.మీ. వేగంతో వెళ్లినా ప్రయాణ సమయం 6 గంటలు పడుతుంది.

ప్రమాద రహితంగా నిర్మాణం

దీనిని 8 ట్రాక్‌ల రహదారిగా ఐదు మీటర్ల ఎత్తున నిర్మిస్తారు. రోడ్డుకు ఇరువైపులా ఏడు మీటర్ల ఫెన్సింగ్ ఉంటుంది. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి. ప్రస్తుతం ఉన్న రెండు హైవేల్లోని క్రిష్ణగిరి, హొసూర్, వేలూరు, కోలార్, నంగిలి, మొగిలిఘాట్, బంగారుపాళెం రోడ్డు ప్రమాదాలకు నిలయాలుగా ఉన్నాయి. గ్రామీణ రహదారులకు దీన్ని అనుసంధానం చేస్తారు కాబట్టి బహుళ ప్రయోజనకారిగా ఈ రహదారిని ఉపయోగించుకోవచ్చు. మామూలు రోడ్ల మాదిరి కాకుండా పాయింట్ టు పాయింట్ కర్వ్‌లెస్ రోడ్డుగా దీని నిర్మాణం ఉంటుంది. ఫలితంగా భారీ వాహనాలు వెళ్లినా రోడ్డు ప్రమాదాలకు పెద్దగా ఆస్కారం ఉండదు.

8 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే ఇలా..

బెంగళూరు సమీపంలోని హొసకోట నుంచి వెంకటగిరి కోట, బైరెడ్డిపల్లి, పలమనేరు, మెల్‌పాడి, రాణిపేట్, శ్రీపెరంబదూర్ వరకు 262 కిలోమీటర్ల మేర నిర్మిస్తారు. ఇది 8 లేన్లుగా ఉండే గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్ ప్రాజెక్టు. ఈ రహదారి కర్ణాటకలో 75.64 కి.మీ., ఏపీలో 88.30 కి.మీ., తమిళనాడులో 98.32 కిలోమీటర్లుగా ఉంటుంది. ఇందుకు సంబంధించి 2016లో ప్రాథమిక సర్వే, రూట్‌మ్యాప్ నిర్వహించారు. ఇప్పటికే 2,650 హెక్టార్ల భూసేకరణ పూర్తయింది. ప్రీ కన్‌స్ట్రక్షన్ పనుల కోసం రూ.1,370 కోట్లను ప్రభుత్వం గతంలో కేటాయించింది. ఫేజ్ 1 పనులు కర్ణాటకలో ఇప్పటికే మొదలయ్యాయి. ఫేజ్ 2 రాష్ట్రంలో చేపట్టే పనులకు కేంద్రం రూ.4,129 కోట్లు కేటాయించడంతో త్వరలోనే ప్రారంభం కానున్నాయి.




# ఘనంగా అంబేద్కర్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ జెబి.రాజు బహుజన జన్మదిన వేడుకలు

హైదరాబాద్ (ప్రజాపాలన ) :గత 5 దశాబ్ధాలుగా బహుజన ఉద్యమానికి అవిరళ కృషి చేస్తున్న బహుజన బంధువు,తెలుగు రాష్ట్రాల్లో మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో అణగారిన వర్గాల విముక్తి దాత, దళిత ఉద్యమ స్ఫూర్తి ప్రధాత, ప్రముఖ అంబేద్కర్ వాది,మానవ హక్కుల ప్రధాత బాబా సాహెబ్ అంబేద్కర్ పోరాట చరిత్రను సిద్ధాంతాన్ని, ఎనలేని త్యాగాన్ని,పల్లెలు, పట్టణాలు, హైదరాబాద్ లోని బస్తీలకు తీసుకెళ్లిన ఉద్యమకారుడు,బహుజనులలో చైతన్యం సంఘటిత శక్తి ఉద్యమ స్ఫూర్తి రగిలించడానికి తనదైన శైలిలో నిరంతరం కృషి చేసిన బహుజన శక్తి, జేబీ రాజు గారు.... అందుకే ఆయన బహుజన పోరాట చరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారు. అనుచరులు, శిష్యులు, అభిమానులు జేబీ రాజుగారిని జైభీం రాజు అని అప్యాయంగా పిలుస్తుంటారు.. ఈ సందర్భంగా స్నేహ సంస్థల కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో జె బి రాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమం స్నేహ సంస్థల ఏ జి ఎం పద్మాశర్మ ప్రారంభోపన్యాసం తో ప్రారంభమైంది . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఛానల్ డైరెక్టర్ ఆరెపల్లి రాజేందర్ మాట్లాడుతూ జె బి రాజు తో తన 32 ఏళ్ళ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఇలాగే బహుజన సమాజ సేవ చేస్తూ జె బి రాజు 110 ఏళ్ళు జీవించాలని ఆకాంక్షించారు. ఎల్ జె పి పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇనుగాల భీంరావు మాట్లాడుతూ బహుజన బాంధవుడైన జె బి రాజు గారు నిండు నూరేళ్లు బహుజన సేవ చేస్తూనే జీవించాలని ఆకాంక్షించారు ,స్నేహ సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ రాజనీతి సమితి ముందుకు తీసుకెళ్లే గురుతర బాధ్యత ప్రతీ బహుజనుడిపై ఉందన్నారు. బహుజనుల అభివృద్ధికై జె బి రాజు గారు బహుజనుల పట్ల ఆయన చేసిన అవిరళ కృషిని కొనియాడుతూ ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్నేహ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి కుమార్ ,డైరెక్టర్ లు రామకృష్ణ , నేరెళ్ల కోటేశ్వరరావు కెన్నిబాబు , కుసుమభోగరాజు, ఓ.నాగేశ్వర రావు మొదలగు డైరెక్టర్లు మరియు ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్ సి ఎస్ టి తెలంగాణ రాష్ట్ర శాఖా అధ్యక్షుడు మహేశ్వర్ రాజ్ , బహుజన వాది రాజలింగం తదితరులు పాల్గొని జె బి రాజుకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**జన్మదినం సందర్భంగా స్పెషల్ ఫోకస్....**

తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలోని దళిత సా00మాజిక వర్గానికి **(మిగతా 2లో..)**

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్










# ఘనంగా అంబేద్కర్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ జెబి.రాజు బహుజన జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

చెందిన కాంతం, దానం దంపతులకు జేబీ రాజుగారు 1940 జూలై 1న జన్మించారు. ఆయన పూర్తి పేరు జల్లి భీమరాజు..తల్లిదండ్రులిద్దరూ ఉపాధ్యాయులు కావటంతో పేదరికాన్ని అంతగా అనుభవించకపోయినా, కుల వివక్షను మాత్రం ఎదుర్కొనక తప్పలేదు. ప్రాథమిక విద్య, హైస్కూల్ విద్యలను అమలాపురం, పెదపూడి గ్రామంలో పూర్తి చేసుకొని, బీకాం డిగ్రీని కాకినాడలోని పి.ఆర్. కాలేజీ నుండి పొందారు. విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో న్యాయవాద విద్యను పూర్తి చేశారు. కేంద్ర ప్రసారశాఖలోని ఫీల్డ్ పబ్లిసిటి డిపార్ట్‌మెంట్ లో సుమారు 6 సంవత్సరాలు పనిచేశారు. హైదరాబాద్ లోని రేడియో స్టేషన్ లో ఆయన న్యూస్ ఎడిటర్ గా పనిచేశారు.జేబీ రాజుగారు 14 గంటలు నిరవధికంగా మాట్లాడి వరల్డ్ రికార్డును సృష్టించారు.నేటికీ జేబీరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఆయన. విద్యార్థిగా ఉన్నప్పుడే జేబీరాజు గారు నాటి ప్రముఖ అంబేద్కర్ వాది బి.వి.రమణయ్య అనర్గళ ఉపన్యాసాలకు ఆకర్షితుడై ఆయనకు కుడిభుజంగా ఉండడంతో ఇద్దరిలో అంబేద్కర్ స్ఫూర్తి ఉండడం కారణంగా.. ఆ మహానీయుని భావజాలాన్ని యూనివర్శిటీలో ప్రవేశపెట్టగలిగారు. అప్పటి యూనివర్శిటీ రిజిస్ట్రార్ కె. వేణుగోపాలస్వామిని ఒప్పించి, దళిత విద్యార్థులను సమీకరించి చరిత్రలో మొట్ట మొదటిసారిగా అంబేద్కర్ జయంతిని నిర్వహించగలిగారు.దీంతో నాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం డా.బీఆర్ అంబేద్కర్ గారి జయంతిని జరపడం ఆనవాయితీగా మారింది.

1972 నుండి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘంతో పాటు వివిధ సంఘాలను కలుపుకుని బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం ప్రారంభించారు. కానీ ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు లేకపోవడంతో అనేక మంది జయంతికి రావడం లేదని గ్రహించిన జేబీరాజు, కె. నాగయ్య బృందం ఆనాటి రాష్ట్ర మంత్రి జి.వెంకటస్వామి సహకారంతో డాక్టర్ అంబేద్కర్ జయంతి రోజును రాష్ట్ర ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించే విధంగా ఒత్తిడి చేసి ఎట్టకేలకు సెలవుదినంగా సాధించారు. 1976 లో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘానికి అనుబంధంగా అంబేద్కర్ యువజన సంఘం స్థాపించారు. బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్










సిద్ధాంతమే తన ఊపిరిగా,50 ఏళ్లుగా అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించారు. జేబీ రాజు చేస్తున్న సామాజిక సేవకు ఉన్నతాధికారులుతో పాటూ పలువురు అభ్యుదయవాదులు సైతం వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ఉద్యమిస్తూ.. మరోపక్క బి.ఆర్. అంబేద్కర్, ఫూలే ఆలోచనా విధానాన్ని ప్రచారం చేస్తూ... బాబా సాహెబ్ అంబేద్కర్ వదిలివెళ్ళిన ఉద్యమ రథాన్ని, ఫూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడమే జీవిత ధ్యేయంగా పనిచేస్తూ... ఇప్పటికీ అలుపు ఎరగని యోధునిలా బహుజన రాజ్యాధికార స్థాపన కోసం పనిచేస్తున్న గొప్ప అంబేద్కరిస్టు, మానవతవాది జేబీరాజు మరెన్నో సేవలు చేస్తూ.. నిండునూరేళ్ల ముందుకు సాగాలని ఆశిద్దాం.

జె బి రాజు గారు సాధించిన విజయాలు,ఆయన జీవితంలో నేటి వరకు ముఖ్య ఘట్టాలు :
1940 జూలై 1న కాంతం, దానం దంపతులకు జననం
అమలాపురం, పెదపూడి గ్రామంలో విద్య
కాకినాడలోని పి.ఆర్.కాలేజీలో బీకాం డిగ్రీ
ఆంధ్ర యూనివర్శిటీలో న్యాయవాద విద్య పూర్తి
రేడియో స్టేషన్ లో న్యూస్ ఎడిటర్
14 గంటలు నిరవధికంగా మాట్లాడి వరల్డ్ రికార్డు
జేబీరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు
మొట్ట మొదటిసారిగా నిర్వహించిన అంబేద్కర్ జయంతి
1972 నుంచి డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు
జయంతి రోజును సెలవుదినంగా ప్రకటించే విధంగా ఒత్తిడి
1976లో అంబేద్కర్ యువజన సంఘం స్థాపన
అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి విజయాలు






## 212 మందికి వ్యాక్సినేషన్



బెల్లంకొండ: (ప్రజా పాలన) మండలంలోని నాగిరెడ్డి పాలెం మాచాయపాలెం చంద్రాజుపాలెం గ్రామాలలో 212 మందికి వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు వి. ప్రదీప్ తెలిపారు ఇందులో బాలింతలకు 189 మందికి 45 సంవత్సరాలు పైబడిన వారికి 23 మందికి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు మండల ఆరోగ్య విస్తరణ అధికారి శిఖసాంసన్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కరుణ వ్యాక్సిన్ను తప్పకుండా అర్హతగల ప్రతి ఒక్కరూ వేయించుకోవాలి అన్నారు 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి వ్యాక్సింగ్ పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని వారు తెలిపారు బుధవారం నాగిరెడ్డి పాలెం సచివాలయం లో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొని వ్యాక్సిన్ కొరకు వచ్చిన వారిని ఉద్దేశించి మాట్లాడారు వ్యాక్సిన్ ఉచితంగా వేయడం జరుగుతుందని ప్రస్తుతం చిన్నారుల తల్లుల తో పాటు 45 సంవత్సరాలు దాటిన వారందరిని కరోనా వ్యాక్సిన్ గ్రామ సచివాలయం లో అందుబాటులోఉంటుందన్నారు అందుకు ప్రతి ఒక్కరూ ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలి కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ భాష. ఫ్లోరెన్స్ ఆరోగ్య కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు

## జూన్ నెలలో ఆశ్రమానికి సహకరించిన దాతలకి ధన్యవాదములు

సత్తెనపల్లి, జులై 01, ప్రజాపాలన ప్రతినిధి: వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాథ పిల్లల వృద్ధాశ్రమానికి జూన్ నెలలో2021 అయినా మొత్తం ఖర్చు 76690 రూపాయలు దాతల నుండి క్యాష్ రూపములో 6000 సరుకులు రూపంలో తొమ్మిది వేల ఐదు వందలు రూపాయలు బియ్యం రూపంలో 2250 రూపాయలు అన్నదాన కార్యక్రమంలో పంతొమ్మిది వేల రూపాయలు మొత్తం 36వేల 750 రూపాయలు దాతల నుండి వచ్చిన విరాళాలు 36, 750 రూపాయలు మిగిలిన 39 వేల 950 రూపాయలు అప్పు చేసి జూన్ నెలలో ఆశ్రమాన్ని నిర్వహించడం జరిగింది దాతలు వివరాలు 1 శ్రీ పులి బండ్ల అశోక్ కుమార్ గారు సర్పంచి రాజుపాలెం క్యాష్ ?5000 2 శ్రీ సుభాని ఖాన్ గారు పిడుగురాళ్ల క్యాష్ వెయ్యి రూపాయలు 3క్రకం. కేర్ ఫౌండిన్ 8వేల రూపాయల సరుకులు 4 శ్రీ సుభాని ఖాన్ గారు పిడుగురాళ్ల 1500 రూపాయలు సరుకులు 5 శ్రీ సుభాన ఖాన్ గారు 50 కేజీల బియ్యం 6 నరేంద్ర గారు ఖమ్మం విద్యుత్ కాంట్రాక్టర్ కొండమోడు 7 శ్రీ ఎస్ పూర్ణ గారు పిడుగురాళ్ల ఒక పూట అన్నదాన కార్యక్రమం 8 శ్రీ దండే భాగ్య రావు అరుణ గారు రాజుపాలెం ఒక పూట అన్నదాన కార్యక్రమం 9 శ్రీ కట్టమూరి మణికంఠ గారు పిడుగురాళ్ల ఒకరోజు అన్నదాన కార్యక్రమం 10 శ్రీ అంచుల నరసింహారావు గారు రాజుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఒక ఫోటో అది మన కార్యక్రమం 11 శ్రీ ఆతుకూరి నాగేశ్వర రావు గారు నకిరేకల్ ఒక పూట అన్నదాన కార్యక్రమం 12 శ్రీ దివ్య వాణి రవికుమార్ గారు పిడుగురాళ్ల ఒక పూట అన్నదాన కార్యక్రమం 13 శ్రీ నరేందర్ రెడ్డి గారు పిడుగురాళ్ల అబౌట్ అన్నదాన కార్యక్రమం 14 శ్రీ కజ్జ వరపు ఏసు దానం గారు పిడుగురాళ్ల ఒక పూట అన్నదాన కార్యక్రమం 15 మొహమాటం శివ బాబు గారు కారంపూడి ఒకరోజు అన్నదాన కార్యక్రమం 16 శ్రీ కే బుజ్జి శివ రావు గారు సత్తెనపల్లి ఒక పూట అన్నదాన కార్యక్రమం 17 శ్రీ గరికపాటి రాజా సీతారాం గారు నారాయణపురం ఒక పూట అన్నదాన కార్యక్రమం 18 శ్రీ గుర్రంకొండ నరసింహారావు గారు నెమలిపురి ఒక పూట అందాల కార్యక్రమం 19 శ్రీ గరికపాటి విశ్వనాథ భాను గారు దాచేపల్లి ఒక పూట అందాల కార్యక్రమం 20 శ్రీ చిన్న జై చంద్ర ఉమామహేశ్వర గారు ప్రకాశం జిల్లా కందుకూరు 20 శ్రీ బి శ్రీ లక్ష్మీ గారు పిడుగురాళ్ల ఒక పూట అన్నదాన కార్యక్రమం 21 శ్రీ పిచ్చమ్మ గారూ ఆర్ ఆర్ సెంటర్ కొండమోడు ఒక పూట అన్నదాన కార్యక్రమం %ఖుంఅ% కిరణ్ గారు 10 % పెరుగు బకెట్ ఆశ్రమానికి సహాయం చేయదలచిన వారు ఫోన్ పే గూగుల్ పే నెంబర్ 99 89006620 సహాయం చేయగలరని మనవి



## జీవో నెంబర్ 64 తక్షణమే ఉపసంహరించాలి



రాజు పాలెం,జులై 01, ప్రజాపాలన ప్రతినిధి: దశలలో నిరసనగా ఆందోళన ప్రభుత్వానికి తెలియజేస్తూనే ఉంటాం .మా హక్కులు అధికారాలను పరిరక్షించుకునే కార్యక్రమం నిరంతర ప్రక్రియ. ప్రభుత్వ పెద్దలు, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయమై చొరవ చూపి తక్షణమే జీవో నెంబర్ 64 రద్దు పరిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ విపత్కర పరిస్థితులలో కరోనా మహమ్మారి కి బలైన వైద్యులకు ,వైద్య సిబ్బందికి అంజలి ఘటిస్తున్నా ము అని వైద్యాధికారి కృష్ణ కుమార్,పర్యవేక్షకులు జీన రావు,మార్టిన్ గాంధీ, ఉదయలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్స్ జానీ, రాజు,రాజ్యలక్ష్మి,రమాదేవి మరియు వైద్య సిబ్బంది పాల్గున్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం



బెల్లంకొండ: జులై 01, ప్రజాపాలన ప్రతినిధి: 2021-22 విద్యా సంవత్సరమునకు గాను గుంటూరు జిల్లాలోని బెల్లంకొండ మండల కేంద్రంలో గల ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల(బాలుర) లో మూడవ తరగతి నుండి 9వ తరగతి వరకు (ఇంగ్లీష్ మీడియం) నందు మిగిలిన ఖాళీల ప్రవేశమునకు అర్హులైన గుంటూరు జిల్లా విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందని స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ ఖాదర్ వలీ తెలిపారు మూడవ తరగతిలో ప్రతి పాఠశాలలో 40 ఖాళీలు ఉన్నట్లు అందులో ఎస్టీ విద్యార్థులకు- 32 ఎస్సీలు- 5 బీసీలు- 2 ఓసి- 1 సీట్లు ఖాళీగా ఉన్నట్లు వారు తెలిపారు పి హెచ్ సి విద్యార్థులు ఒకవేళ లేనట్లయితే ఆ సీట్లను ఎస్టీ విద్యార్థులకు కేటాయించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు నాలుగో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు గల మిగిలిన ఖాళీలను కేవలము ఎస్. టి. విద్యార్థులతో మాత్రమే నింపటం జరుగుతుందన్నారు మూడవ తరగతి లో 40 సీట్లు నాలుగవ తరగతి లో 30 సీట్లు ఐదో తరగతిలో 6 సీట్లు ఆరో తరగతి లో 12 సీట్లు ఏడో తరగతి లో ఆరు సీట్లు ఎనిమిదో తరగతి లో 11 సీట్లు 9వ తరగతి లో 9 సీట్లు ఖాళీగా ఉన్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు అర్హులైన (బాలరు) బెల్లంకొండ గురుకుల పాఠశాల నందు స్కూల్ ప్రిన్సిపాల్ నుండి దరఖాస్తు ఫారం పూర్తిచేసి10-7- 2021 సాయంత్రం ఐదు గంటల వరకు ఇవ్వవలసిందిగా స్కూల్ ప్రిన్సిపాల్ కోరడమైనది 10-7- 20 21 తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించ బడువు నని పూర్తి వివరాలకై పాఠశాల ప్రిన్సిపాల్ 9491451963 నెంబర్ కి సంప్రదించలని కోరడమైనది.

### రీష మరణానికి బి సి,ఎస్ సి,ఎస్ టి సంఘాల జేపీసీ నిరసన



విజయవాడ జులై 01, ప్రజాపాలన ప్రతినిధి: బుధవారం ఉదయం 10:30 కి విజయవాడ ప్రెస్ క్లబ్లో నాయీబ్రాహ్మిన్ జేఏసి కార్యాచరణ,బి సి,ఎస్ సి,ఎస్ టి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వైస్సార్ కడపజిల్లా బద్వేల్ మండలం చింతలచేరువు గ్రామానికి చెందిన శిరీష దారుణ హత్యకు కారణమైన చరణ్ అనే ప్రేమోన్మాది కఠినంగా శిక్షించాలని మరో శిరీష ఉన్మాదుల చేతిలో దారుణం మరణానికి గురికాకుండా ఉండేలా కఠిన శిక్ష అమలు చేయాలని ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోవాలని అలా లేకుంటే బి సి ఎస్సీ ఎస్టీ సంఘాలుగా ఉన్న ప్రజానీకం మొత్తం రోడ్లపై ధర్నాలు రాస్తారోకోలు ఆందోళనలు చేయడానికి సంసిద్ధమవుతోంది అని నాయి బ్రాహ్మణ జే ఏ సి, సి,ఎస్ సి,ఎస్ టి సంఘాల జేపీసీ హెచ్చరిక చేశారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుల పేద విద్యార్థిని దారుణ హత్యకు గురైన శిరీష కుటుంబానికి ప్రభుత్వం తగు న్యాయం చేయాలని నాయీబ్రాహ్మిన్, బి.సి.,ఎస్టీ, మైనారిటీ, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని నిరసన తెలియజేశారు.

## కోవిడ్ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ -సి పి డి ఓ.ఎ.సులోచన



బెల్లంకొండ: (ప్రజా పాలన) మండలంలోని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు కోవిడ్ వ్యాక్సిన్ 57 మందికి వేయడం జరిగిందని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు వి. ప్రదీప్ తెలిపారు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాజుపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ %ఎజూఎశీ% ఎ.సులోచన గురువారం సందర్శించి పరిశీలించారు వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లల తల్లులు తప్పనిసరిగా వ్యాక్సినేషన్ తీసుకోవాలని వ్యాక్సిన్ వల్ల ఎలాంటి హానీ ఉండదని వారు తెలిపారు ఈ కరోనా మహమ్మారి వల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కరోనా నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని లేనియెడల తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు వచ్చేది వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి శిఖ సాంసన్. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్. నాగమణి. టీ. రత్నకుమారి ఆరోగ్య కార్యకర్తలు వై. పాప. అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భట్టు మనోరంజితం 80 వ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి జూలై 1: గురువారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలోని ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భట్టు దేవానంద్ మాతృమూర్తి భట్టు మనోరంజితం 80 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) దివంగత మనోరంజితం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టు వెంకటరత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడలో పుట్టి ఇక్కడే చదువుకుని రాష్ట్రంలో ఉన్నతమైన హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ భట్టు దేవానంద్ తన తండ్రి భట్టు వెంకటరత్నం పేరుమీద ఛారిటబుల్ ట్రస్టు నెలకొల్పడం అభినందనీయమని అన్నారు.

కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్న ప్రైవేట్ టీచర్లను ఆదుకునేందుకు ఈ ఏడాది ట్రస్ట్ ద్వారా నిర్వహించే సేవాకార్యక్రమానికి తన సతీమణి భట్టు పద్మకుమారిని భాగస్వామిగా చేశారని కొనియాడారు. పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు కూడా జీతాలివ్వలేని పరిస్థితుల్లోకి వచ్చాయన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరినీ ప్రభుత్వాలు ఆదుకోలేనప్పటికీ హైకోర్టు జస్టిస్ భట్టు దేవానంద్ మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమంలో తనను భాగస్వామిగా చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవాకార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన శక్తి సామర్థ్యాలను అందించాలని భగవంతుడిని మంత్రి కొడాలి నాని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్ పర్సన్ భట్టు పద్మకుమారి, మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్నకుమారి, ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్స్ అండ్ హ్యాండ్ లూమ్స్ డైరెక్టర్ బీఆర్ అంబేద్కర్, ట్రస్ట్ సభ్యులు గుత్తికొండ శ్రీరాజబాబు, గంటా రమేష్ మనోహర్, వీవీ సత్యనారాయణ, జక్కుల విజయశేఖర్, పీటీఎల్యు అధ్యక్షుడు బెనర్జి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రాధాన్యతా క్రమంలో ఆయకట్టుకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు

**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 1: జిల్లాలో ప్రాధాన్యతా క్రమంలో వ్యవసాయ ఆయకట్టుకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. సీఎం జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. ఈ నెల 5 వ తేదీన కృష్ణా డెల్టా రైతాంగానికి సాగునీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. డెల్టాలో చిట్టచివరి భూములకు కూడా సాగునీరందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ పనులు కూడా ముమ్మరం కానున్నాయని చెప్పారు. కృష్ణాజిల్లాలో కాల్వలు, డ్రైన్ల మరమ్మతు పనులు ఒకట్రెండు రోజుల్లో పూర్తికానున్నాయని చెప్పారు. డెల్టాకు విడుదల చేస్తున్న సాగునీటికి సంబంధించి మొదటి ప్రాధాన్యతగా మంచినీటి చెరువులను నింపుకోవాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ఆయకట్టుకు సకాలంలో నీరు అందేలా చూస్తామన్నారు. మండలాలు, గ్రామాల మధ్య నీటి విడుదలకు సంబంధించి ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ముందస్తు ప్రణాళికను కూడా సిద్ధం చేయాలని సూచించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం వెనుకాడదన్నారు. ఇదిలా ఉండగా శ్రీశైలం నుండి 20 వేల క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు వదులుతున్నారని తెలిపారు. అలాగే సాగర్ నుండి పులిచింతలకు 4 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు చెప్పారు. సాగునీటిని విడుదల చేయడంతో పాటు రైతులకు అవసరమైన ఎరువులు, పురుగమందులను కూడా సిద్ధంగా ఉంచామని మంత్రి కొడాలి నాని అన్నారు.

## ఘనంగా ప్రారంభించిన పశుపతి స్వరాలయం గుడి నిర్మాణం



ఒంగోలు కల్చరల్ జులై 1 (ప్రజా పాలన)ప్రకాశం జిల్లా ఒంగోలు నగరం లో రంగా చెరువు దగ్గర ఉన్న శ్రీ గంగ భువనేశ్వరి సమేత పశుపతి స్వరాలయం శివాలయం నూతన గుడి నిర్మాణ లో భాగంగా రాతి కట్టుబడి నిర్మాణం మొదలయింది. ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి వారి సహకారం తో శ్రీ ప్లవ నామ సంవత్సరం జేష్ఠ మాసం, కృష్ణపక్ష సప్తమి గురువారం సింహ లగ్న శుభముహూర్తమున శ్రీ కామాక్షమ్మ గుడి దక్షిణ ముఖంగా రాఖీ కట్టుబడి నిర్మాణం మొదలైంది. ప్రముఖ వేదపండితులు వ్యామజాల ప్రసన్న కుమార్ శర్మ,. వీరి ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు రాము శర్మ, గూడా సాయిరాం, వీరి వేదమంత్రాల మధ్య ఈ కార్యక్రమం ఘనంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు నగరం 28 వ డివిజన్, కార్పొరేటర్ శ్రీమతి నీలం రాజు సరోజ రాఘవ దంపతులు , 35వ డివిజన్ కార్పొరేటర్ శంకర్ శాండిల ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఉపాధ్యక్షులు మహంకాళి శేషయ్య, సహాయ కార్యదర్శి భీమ శంకర శాస్త్రి, మద్దులూరి హరి ప్రేమ్ నాథ్, రవిబాబు, వంకాయలపాడు సత్యం, ఆలయ మేనేజర్ నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళా ప్రారంభించిన గ్రామ స ర్పంచి వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలు జూలై 01(ప్రజాపాలన)పెనుగంచి ప్రో లు గ్రామంలో గల హౌసింగ్ లేఔట్ - 3 నందు "మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళా సుబ్బయ్య గూడెం గ్రామా నికి వెళ్లే దారిలో ఉన్న లైవిట్ఈకార్యక్రమంలో భా గం గా వైఎస్ఆర్ - జగనన్న కాలనీల్లో నూతనంగా నిర్మి స్తున్న ఇళ్ళ నిర్మాణ పనులకు గురువారం మేజర్ పంచాయితీ గ్రామ సర్పంచ్ వేల్పులపద్మకుమారి. శం కుస్థా పన చేసినారుఈ కార్యక్రమంలో గ్రామ అభివృ ద్ధి చైర్మన్ వేల్పుల రవికుమాపంచాయతీ ఈవో భాస్క ర్ రావు ఎం డి ఓ బి రాజు ఈ ఓ పి ఆర్ డి ఓ కే ప ద్మావతి హౌసింగ్ ఏఈ వీఆర్వో చైతన్య, సుధశ్రీ పం చాయతీ కార్యదర్శిఆశాలత,సచివాలయ సిబ్బంది, ఎం.ఎల్.ఓ. ఇటూరి వెంకట్ మాజీ జెడ్పిటిసి కాకాని శ్రీ నివాసరావు కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి రైతు మిత్ర మండల అధ్యక్షులు చుంచు బెనర్జీ పెనుగంచిప్రోలు గ్రామ ఉప సర్పంచి బాడిస పా పారావు రాష్ట్ర బీసీనాయకులు చేని రాంబాబగ్రామ వాలంటరీ లుపెనుగంచిప్రోలు గ్రామం పంచాయతీ వార్డు మెంబర్లు నియోజకవర్గ మహిళా నాయకురా లు కాకాని పద్మ తదితరులు పాల్గున్నారు.

## జగనన్న కాలనీలు శంఖుస్థాపన



పెనుగంచిప్రోలు 1జులై(ప్రజాపాలన)అనిగండ్లపాడు గ్రామంలో గల హౌసింగ్ లేఔట్ - 3 నందు "మెగా హౌ సింగ్ గ్రౌండింగ్ మేళా" కార్యక్రమంలో భాగంగా వైఎ స్ఆర్ - జగనన్న కాలనీల్లో నూతనంగా నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ బి.జ్యోతి బ్రహ్మం,ఈ కార్యక్రమంలో వీ ఆర్వో రమణ, పంచాయతీ కార్యదర్శి హలీం, సచివా లయ సిబ్బంది,గ్రామ నాయకులు గంగూరి. ప్రసాద్, పిడికిటి కోటేశ్వరరావు,సయ్యద్. జానిమ్మియా, కొమ్మ కూరు. వెంకటరత్నం,9వ వార్డ్ నెంబర్ పసుపులేటి. రాధ తదితరులు పాల్గున్నారు.

## అసంఘటిత రంగ ప్రజలకు వై.యస్.ఆర్. బీమా ఒక భరోసా కానుంది



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఈ రోజు పటమట,రామలింగేశ్వర నగర్, ప్రాంతీయ విశ్వబ్రాహ్మణ సంఘీయులు గత కొన్ని రోజులుగా పనులు లేక ఇబ్బందులు పడుతున్న వంద కుటుంబాల వారికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంఏర్పాటు చేయడం జరిగింది. తూర్పు వై ఎస్ ఆర్ సి పి బి.సి.విభాగం సమన్వయకర్త తాటికొండ రంగబాబు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ జాతి ప్రజల ఇబ్బందులు గుర్తించి వారికి ఆసరాగా నిలబడిన సంఘ నాయకులను అభినందించడం తెలిపి ఈ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషం వ్యక్తంచేశారు. అలాగే ఈ ప్రాంతంలో ఏ కష్టం వచ్చిన నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న వారికి కూడా ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ వై.యస్ జగన్మోహన రెడ్డి ప్రవేశపెట్టే ప్రతి పథకం అర్హులైన ప్రతీ వారికి అందేందుకు బీ.సి.విభాగం తరపున దేవినేని అవినాష్ నాయకత్వం లో ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే గతంలో కేంద్రం సహకారంతో నడిచే జీవితభీమా వ్యవస్థ నేడు కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నా కూడా కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం సభ్యులు అనాదలు కాకూడదనే సత్సంకల్పంతో నేడు బ్యాంకులతో కూడా సంబంధం లేకుండా ప్రవేశపెట్టడం జరిగిందని ఇంత గొప్ప మనస్సున్న నాయకుడు మన జగన్మోహనరెడ్డి కి కృతజ్ఞతలు తెలిజేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అత్తలూరి పరబ్రహ్మం స్దానిక నాయకులు కటకం శ్రీనివాసా చారి పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



ఏలూరు ప్రజా పాలన ప్రతినిధి : ప్రపంచంలోనే గొప్ప వైద్యుడిగా పేరొందిన పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి డాక్టర్ బీదన్ చంద్రరాయ్ జ్ఞాపకార్థం ఈ 'డాక్టర్స్ డే'ను జులై 1వ తేదీన జాతీయ వైద్య దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా కరోనా సంక్షోభం లో సైతం తమ ప్రాణాలను లెక్క చేయకుండా వైద్యులు అందిస్తున్న సేవలుకు సెల్యూట్!. ఈ సందర్భంగా దెందులూరు గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్. మాలిని గారినీ శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ఐచీూఖీ% నాయకులు కమ్మ వర్ధన్, చందు, రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## మెగా హెూసింగ్ గ్రౌండింగ్ మేళా ప్రారంభించిన లింగ గూడేం గ్రామ సర్పంచ్ బరిగెల మంగమ్మ

పెనుగంచిప్రోలు జూలై 01 (ప్రజాపాలన)పెనుగంచిప్రో లు మండలంలోని లింగగూడెం గ్రామంలో "మెగా హౌ సింగ్ గ్రౌండింగ్ మేళా" కార్యక్రమంలో భాగంగా వైఎ స్ఆర్ - జగనన్న కాలనీల్లో నూతనంగా నిర్మిస్తున్న ఇ ళ్ళ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సా మినేని ఉ దయభాను ఈ కార్యక్రమంలో గ్రామ అధ్య క్షులు నాగరాజు రాష్ట్ర వైఎస్ఆర్సిపి సీనియర్ నా య కులు వేల్పుల రవికుమార్ పెనుగంచిప్రోలు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వూట్లా నాగేశ్వర రావు డి ఓ డి రాజు హౌసింగ్ ఏఈ పెనుగంచిప్రోలు మండలం మాజీ ఎంపిపి గూడపాటి శ్రీనివాసరావు .రాష్ట్ర బీసీ కృష్ణ బలిజ పూసల ఈకార్పొరేషన్ డైరె క్టర్ చేని కుమారి రాష్ట్ర బీసీ నాయకులు చేని రాం బా బు ఓర్సు గోపయ్య లింగగూడేం పంచాయితీ ఈవోగ్రా మ నాయకులు గ్రామ వాలంటరీ సచివాలయం సి బ్బంది విఆర్వోలు పాల్గొన్నారు



ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 02, జులై 2021

# వ్యాక్సిన్ సామ్రాజ్యవాదం

పేద దేశాలు ఎక్కువ రేటుకు వ్యాక్సిన్ కొనుగోలు చేయలేవు గనుక సంపన్న దేశాల నుండి సహాయం అందించి ఆ కొరవను భర్తీ చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. తమ లాభాలకు మాత్రం ఏ లోటూ రాకుండా, పేటెంటు చట్టాల సడలింపు జరగకుండా గట్టిగా పట్టుబడుతున్నాయి. అదే సమయంలో మూడవ ప్రపంచ దేశాలలో తమకు పోటీగా కంపెనీలు తయారవకుండా చూసు కుంటున్నాయి.మోడీ ప్రభుత్వం తొలుత ప్రకటించిన వ్యాక్సిన్ విధానంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో జూన్ 7న ఆ విధానాన్ని కొంతమేరకు మారుస్తూ మోడీ మరో విధాన ప్రకటన చేశారు. ఐతే ఆ సందర్భంలోనే ప్రధాని మన దేశ వ్యాక్సిన్ ఉత్పత్తి సామర్థ్యం, చరిత్ర పై చేసిన వ్యాఖ్యలు చాలా అభ్యంతరకరంగా ఉన్నాయి. ఇన్నాళ్ళూ తన ప్రజలకు సరిపడా వ్యాక్సినేషన్ చేయగల సామర్థ్యం మన దేశానికి లేదని, తన ప్రభుత్వ హయాంలో మాత్రమే మొదటిసారి రెండు వ్యాక్సిన్ లను స్వంతంగా తయారు చేయగలిగామని మోడీ ప్రకటించారు. వాస్తవం ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ప్రపంచంలోనే అతి పెద్ద వ్యాక్సిన్ ఉత్పత్తిదారుగా ఉన్న మన దేశం మోడీ హయాంలో మన దేశ ప్రజల వరకైనా సరిపడా వ్యాక్సిన్ లను ఉత్పత్తి చేయలేని దుస్థితిలో పడిపోయింది. ఈ చేదు వాస్తవం నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికి మోడీ తాపత్రయ పడుతున్నారు. మన స్వంత టెక్నాలజీతో వ్యాక్సిన్ లను ఉత్పత్తి చేయగల దేశంగా భారతదేశం ఎప్పటినుండో ముందుంది. ముంబై లోని హాఫ్‌కిన్ ఇన్‌స్టిట్యూట్, కసౌలీ లోని సెంట్రల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, కూనూర్ లోని పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్, చెన్నై లోని బిసిజి వ్యాక్సిన్ లాబొరేటరీ వంటి సంస్థలు ఇందులో కీలక పాత్ర పోషించాయి. మశూచి, పోలియో వంటి వ్యాధులను నిరోధించే వ్యాక్సిన్ లను విజయవంతంగా ఉత్పత్తి చేయగలిగింది మన దేశం. 1970 పేటెంట్ చట్టాన్ని ఉపయోగించుకుని ప్రపంచంలోకెల్లా అతి పెద్ద వ్యాక్సిన్ ఉత్పత్తిదారుగా, జెనెరిక్ మందుల ఉత్పత్తిదారుగా భారతదేశం నిలిచింది. ఈ పరిస్థితి 2014లో మోడీ ప్రధాని అయ్యేవరకూ కొనసాగింది. ఇప్పుడు మోడీ 'ఆత్మనిర్భర భారత్' అనే నినాదాన్ని కొత్తగా ముందుకు తెచ్చారు. అంతకుముందు 'దేశ స్వావలంబన' అన్న నినాదం ఉండేది. రెండిటికీ మధ్య తేడా ఏమిటి? స్వావలంబన అంటే మనం స్వంతంగా టెక్నాలజీని పెంపొందించుకుని మనకు అవసరమైన ఉత్పత్తినంతటినీ మనమే చేయగలగడం. కాని, ఆత్మనిర్భరత అంటే అది కాదు. టెక్నాలజీ ఎవరిదైనా సరే, ఉత్పత్తి మాత్రం భారతదేశంలో జరిగితే చాలు. అందుకే కోవిషీల్డ్ తయారీకి సీరం ఇన్‌స్టిట్యూట్ ఉపయోగిస్తున్న టెక్నాలజీ బ్రిటన్ దేశపు ఆక్స్‌ఫర్డ్–ఆస్ట్రాజెనెకా సంస్థదైనప్పటికీ, ఉత్పత్తి ఇండియాలో జరుగుతోంది గనుక అదంతా కూడా మన ఘనత కిందే చెప్పుకోవడం జరుగుతోంది. రాఫెల్ యుద్ధ విమానాలను ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేసినా, వాటిని సమకూర్చుకోవడం మన ఘనత అని, అదే ఆత్మనిర్భరత అని మోడీ చెప్పుకుంటున్నారు. ఇప్పుడు వ్యాక్సిన్ల మీద పేటెంటు హక్కులున్న బడా ఫార్మా కంపెనీలు వ్యాక్సిన్ ఉత్పత్తి లైసెన్సులను ఏయే సంస్థలకు ఇవ్వాలి, ఎంతకాలం పాటు ఇవ్వాలి, ఏ రేటుకు ఇవ్వాలి వగైరా అంశాలను నిర్ణయిస్తున్నాయి. ప్రపంచ ప్రజలకు ఎంత త్వరగా వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేసి అందించాలి అన్నది వాటికి ముఖ్యం కాదు. వాటికి లాభం ఎంత ఎక్కువ వస్తుంది అన్నదే ముఖ్యం. అందుకే ప్రపంచవ్యాప్తంగా పేటెంటు హక్కులను వ్యాక్సిన్ ల విషయంలో సడలించాలన్న డిమాండ్ బలంగా ముందుకి వచ్చింది. ప్రపంచ జనాభా మొత్తానికి వ్యాక్సిన్ వేయించడానికి 5000 కోట్ల డాలర్లు అవసరమౌతాయని, ఆ మొత్తాన్ని గనుక సంపన్న దేశాలు ఖర్చు చేయగలిగితే 2022 చివరికల్లా ప్రపంచానికి కోవిడ్–19 నుండి విముక్తి కలిగించవచ్చునని డబ్ల్యుహెచ్‌వో చెప్తోంది. ఒకవేళ ఈ కోవిడ్ గనుక 2025 దాకా కొనసాగితే ప్రపంచ సంపద 9 లక్షల కోట్ల డాలర్ల మేరకు ఆవిరౌతుందని మరోపక్క ఐఎంఎఫ్ అంచనా వేసింది. 5000 కోట్ల డాలర్ల ఖర్చుకు వెనకాడితే అంతకు 200 రెట్లు నష్టపోతామన్నమాట. అందుచేత త్వరగా ఈ మహమ్మారిని అంతమొందించడం వెనుక సంపన్న దేశాల ప్రయోజనాలు సైతం ఉన్నాయని గుర్తించాలి. ఇప్పటిదాకా ఆఫ్రికాలో వ్యాక్సిన్ పొందినవారు ఒక శాతం కన్నా తక్కువే ఉన్నారు. ఆసియాలో 2.5 శాతం దాటలేదు. అదే అమెరికా, బ్రిటన్ దేశాలలో 42 శాతానికి అందింది. ఈ లెక్కన సంపన్న దేశాలలో రాబోయే 3–6 నెలల్లో అందరికీ వ్యాక్సిన్ అందుతుంది. కాని తక్కిన ప్రపంచానికి అందడానికి మరో మూడేళ్ళు పడుతుంది. ఇప్పుడు జి–7 దేశాలు ఇస్తామన్న 100 కోట్ల డోసులూ మొత్తం అవసరంలో ఎనిమిదో వంతు మాత్రమే. అంటే, తక్షణమే వ్యాక్సిన్ ఉత్పత్తిని పెంచకపోతే ఈ కరోనా మహమ్మారి దీర్ఘకాలం మనల్ని పీడించడం ఖాయం. మరి అమెరికా, తదితర సంపన్న దేశాలు ఈ ముప్పును ఎందుకు ఉపేక్షిస్తున్నాయి? ప్రపంచానికంతటికీ అవసరమైన వ్యాక్సిన్‌లను ప్రపంచంలో అన్ని చోట్లా ఉత్పత్తి చేయడానికి ఉన్న ఆటంకాలేమిటి? 130 కోట్ల జనాభా ఉన్న ఆఫ్రికా ఖండం వ్యాక్సిన్ అవసరాల్లో 99 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుంది. ఆ ఖండంలోనే ఉత్పత్తి ఎందుకు జరగదు? ప్రస్తుతం వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రధానంగా అమెరికా, ఇండియా వంటి దేశాలలో కేంద్రీకృతమై ఉంది. అందుచేత ఆ దేశాల అవసరాలకే ముందు ప్రాధాన్యతనిస్తారు. ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్ ను అందించడానికి ఇది ఆటంకంగా ఉంటుంది. మే 2020లో జరిగిన వరల్డ్ హెల్త్ అసెంబ్లీ వ్యాక్సిన్ తయారీ టెక్నాలజీని, మందుల ఉత్పత్తి, పరీక్ష కిట్ల ఉత్పత్తి టెక్నాలజీలను ప్రపంచ దేశాలన్నింటితోనూ పంచుకోవాలని తీర్మానించింది. అంటే వీటికి సంబంధించిన పేటెంటు హక్కులను పక్కన పెట్టాల్సి వుంటుంది. అందుకు అమెరికా ససేమిరా అంది. ఇప్పుడు బడా ఫార్మా కంపెనీలకి కరోనా మందులు, వ్యాక్సిన్ లు ఒక కొత్త మార్కెట్‌గా ఉన్నాయి. అందుకే ఆ కంపెనీలు పేటెంటు సడలింపును గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. వీటికి సంపన్న దేశాలు వత్తాసు పలుకుతున్నాయి. మొన్నటిదాకా మైక్రోసాఫ్ట్ విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ మీద పేటెంటు హక్కులతో విపరీతంగా లాభాలు గడించిన బిల్‌గేట్స్ ఇప్పుడు ఫార్మా రంగంలో కొత్త చక్రవర్తిగా అవతరించాడు. బడా ఫార్మా కంపెనీల వద్ద పేటెంటు హక్కులను ఉంచుకుంటూనే లోకల్‌గా ఉత్పత్తికి లైసెన్సులివ్వాలన్న వాదనను ముందుకు తెచ్చాడు. అంటే వ్యాక్సిన్ ఉత్పత్తి ఎక్కడైనా చేసుకోవచ్చు. కాని ఎంతకాలంపాటు చేయాలి, ఏ రేటు పేటెంటు హక్కుదారులకు చెల్లించాలి అన్నది బడా ఫార్మా కంపెనీలే నిర్ణయిస్తాయి. దేశ స్వావలంబనకు, ఆత్మనిర్భరతకు ముందు చెప్పుకున్నట్టు ఎంత తేడా ఉందో, పేటెంటు చట్టాల సడలింపుకు, బడా ఫార్మా కంపెనీల ప్రతిపాదనకు అంత తేడా ఉంది. ఆయా దేశాలు స్వంతంగా వ్యాక్సిన్ లను ఉత్పత్తి చేసే సామర్థ్యం పెంచుకోడానికి వీలు లేకుండా చేయడమే బడా ఫార్మా కంపెనీల వ్యూహం. గతంలో ఆఫ్రికా దేశాలు ఇండియా నుండి జెనెరిక్ ఎయిడ్స్ మందులను మార్కెట్ ధరలో పదో వంతుకే కొనుగోలు చేశాయి. మన దేశంలో అప్పుడున్న పేటెంటు చట్టాల వలన చవకగా ఉత్పత్తి చేయగలిగాం. అప్పుడు ఆ కొనుగోలును నిరోధించడానికి ప్రయత్నించి బడా ఫార్మా కంపెనీలు భంగపడ్డాయి. అందుకే మరో మారు అలా జరగకుండా జాగ్రత్త పడుతున్నాయి. పేద దేశాలు ఎక్కువ రేటుకు వ్యాక్సిన్ కొనుగోలు చేయలేవు గనుక సంపన్న దేశాల నుండి సహాయం అందించి ఆ కొరవను భర్తీ చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. తమ లాభాలకు మాత్రం ఏ లోటూ రాకుండా, పేటెంటు చట్టాల సడలింపు జరగకుండా గట్టిగా పట్టుబడుతున్నాయి. అదే సమయంలో మూడవ ప్రపంచ దేశాలలో తమకు పోటీగా కంపెనీలు తయారవకుండా చూసుకుంటున్నాయి. పేద, మధ్యతరహా దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేయడానికి భారత దేశాన్ని సరఫరా కేంద్రంగా వాడుకోవాలన్నది అమెరికా వ్యూహం. అందుకే బిల్‌గేట్స్ సీరం ఇన్‌స్టిట్యూట్ మీద దృష్టి పెట్టాడు. ఈ సీరం ఇన్‌స్టిట్యూట్ ప్రపంచంలోనే అత్యధిక మొత్తంలో వ్యాక్సిన్ లను ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్న సంస్థ. దీని ద్వారా చౌకగా లభించే వ్యాక్సిన్ లను ఉత్పత్తి చేయించి సరఫరా చేయాలని చూస్తున్నారు. ఎక్కువ ధర లభించే ఎం.ఆర్.ఎన్.ఎ తరహా వ్యాక్సిన్ ల ఉత్పత్తి మాత్రం తమ వద్దే అట్టిపెట్టుకుంటున్నారు. ఈ చౌక రకాల వ్యాక్సిన్ లను వెంటవెంటనే ఉత్పత్తి చేయడం కాకుండా నిదానంగా చేసి ప్రపంచంలో వ్యాక్సిన్ ల కొరత ఉండేలా చూసుకుంటున్నారు. ఐతే ఈ పథకం పారడంలేదు. రెండో విడత కరోనా విజృంభించిన తర్వాత ఇండియా ఇతర దేశాలకు సరఫరా చేసేందుకు అంగీకరించిన వ్యాక్సిన్ లను అందించడంలో విఫలమైంది. వ్యాక్సిన్ అందించడం ఆలస్యం అవుతున్నకొద్దీ వైరస్‌లో వచ్చే పరివర్తనల వలన ఆ వ్యాక్సిన్‌ల ప్రభావం తగ్గిపోతూ వుంటుంది. కరోనా మళ్ళీ, మళ్ళీ విజృంభిస్తూనే వుంటుంది. ఆ విధంగా బడా ఫార్మా కంపెనీలకు నిరంతరం లాభాలు వచ్చి పడుతూనే వుంటాయి. మనకు మాత్రం పదేపదే విధించే లాక్‌డౌన్లు, ఆర్థిక కార్యకలాపాలకు ఏర్పడే ఆటంకాలు, సామాజిక దూరం పాటించాల్సిన ఆవశ్యకత వంటివి ప్రాణ సంకటంగా తయారౌతాయి. కాని బడా ఫార్మా కంపెనీలకు మాత్రం లాభాల వర్షం కురుస్తూనే వుంటుంది.

ఇలా రాబోయే రెండు, మూడేళ్ళలో మూడవ ప్రపంచ దేశాలలో ఆర్థిక కార్యకలాపాలు దెబ్బ తిని, సంపన్న దేశాలు సాపేక్షంగా మెరుగైన స్థితిలో కొనసాగితే అప్పుడు ప్రపంచ వ్యాప్త అసమానతలు మరింత పెరుగుతాయి. ఇంతవరకే కరోనా వలన ప్రపంచంలో పేదలు బాగా దెబ్బతిన్నారు. మరోపక్కన సంపన్నుల సంపద 4 లక్షల కోట్ల డాలర్ల మేరకు అదనంగా పెరిగింది. అంటే కరోనా మహమ్మారి కాలం నయా ఉదారవాద దోపిడీ మరింత వేగంగా కొనసాగడానికి ఇంకొక రూపంలో తోడ్పడి ందన్నమాట.

# కులాల విభజన ఉపాధి హామీకే ప్రమాదం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో కులాల వారి సమాచారంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ మార్చి 2, 2021న అడ్వయిజరీ ఫైల్‌ను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది. ఉపాధి హామీలో దళితులు, గిరిజనుల వివరాలు, వారి పని దినాలను ప్రత్యేకంగా పేర్కొనాలని, ఆ ప్రాతిపదికపై 2021–22 వేతనాల చెల్లింపు ఉంటుందని ఆ అడ్వయిజరీ ఫైల్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. 2006లో ఉపాధి హామీని ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు ఇలాంటి సర్క్యులర్‌లు ఏవీ కేంద్రం నుండి రాష్ట్రాలకు రాలేదు. మొదటి సారిగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధిలో కులాల విభజన గురించి పైపైన పరిశీలిస్తే హిందూత్వ శక్తుల అసలు ఎజెండా అర్థం కాదు. ఎస్సీ, ఎస్టీలకు ప్రయోజనం కలగజేయడానికే ఈ వివరాల సేకరణ అనే ముసుగేసి ఉపాధి హామీ పథకాన్ని బలహీనపర్చడం, దళిత, గిరిజనులకు తీవ్ర అన్యాయం చేయడమే. అంతిమంగా ఉపాధి హామీ చట్టం యొక్క మౌలిక లక్ష్యాలనే దెబ్బ తీసేందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం సిద్ధమైంది.

దేశంలో 714 జిల్లాలలో 7,145 బ్లాకులు, 2,69,434 పంచాయితీల్లో అన్ని గ్రామాలకు విస్తరించిన అతి ముఖ్యమైనది ఉపాధి హామీ చట్టం. 2004లో వామపక్షాల మద్దతు కేంద్ర ప్రభుత్వానికి ఉండడం, వారి ఒత్తిడిపై ఉపాధి హామీ పథకంగా కాకుండా చట్టంగా రూపుదిద్దుకున్నది. ఉపాధి హామీలో ఎలాంటి మౌలికమైన మార్పులు చేయాలన్నా పార్లమెంట్‌కే అధికారం ఉన్నది. అలాంటి ఈ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నీరుగార్చడానికి సర్క్యులర్లు, అడ్వయిజరీల పేరుతో దొడ్డిదారిన అనేక మార్పులు చేస్తున్నది. హిందూత్వ శక్తులు ఉపాధి హామీలో తెస్తున్న మార్పులు ఎంత ప్రమాదకరమో అర్థం కావాలంటే చట్టంలో ఉన్న మౌలిక అంశాలను గుర్తుచేసుకోవడం అవసరం. ఉపాధి హామీ చట్టంలో రాజీలేని అంశాలను కొన్నింటిని పేర్కొన్నది. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి వయోజనుడికి కులాలు, మతాలు, ప్రాంతాలతో నిమిత్తం లేకుండా పని అడిగిన వారందరికీ సంవత్సరంలో 100 రోజులకు తక్కువ కాకుండా పని కల్పించాలన్నది వాటిలో ముఖ్యమైనది.

29 కోట్ల 42 లక్షల ఉపాధి కూలీల్లో ప్రస్తుతం 14 కోట్ల 31 లక్షల మందికే ప్రభుత్వాలు పని కల్పిస్తున్నాయి. కేరళ మినహా అన్ని రాష్ట్రాలు పనులు కల్పించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, బీహార్‌లో గత రెండు, మూడు సంవత్సరాలుగా లక్షల మంది పని కోసం దరఖాస్తులు పెట్టుకుంటే పనులు ఇవ్వకుండా అక్కడి ప్రభుత్వాలు తిరస్కరిస్తున్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నా ఫలితం లేదు. ఇన్ని పరిమితుల్లో కూడా 2020–21 ఆర్థిక సంవత్సరంలో 389.32 కోట్ల పని దినాలు ఉపాధిలో దేశ వ్యాపితంగా లభించాయి. ఇలాంటి ఉపాధి హామీకి మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలి. కానీ బిజెపి తీసుకొచ్చిన ఈ అడ్వయిజరీ ఫైల్ మొత్తం ఉపాధి హామీని తలకిందులు చేసేలా వుంది.

ఉపాధిలో ఎస్సీ, ఎస్టీల వివరాలను సేకరించేది సబ్‌ప్లాన్ ద్వారా నిధులిచ్చి మరింతగా ఈ తరగతులకు లబ్ధి చేయడానికేనని బిజెపి అబద్దపు ప్రచారం చేస్తున్నది. గత సంవత్సరం కల్పించిన పని దినాల్లో ఎస్సీలు 19.86 శాతం, ఎస్టీలు 17.9 శాతం పని దినాలు పొందారు. ఎస్సీ, ఎస్టీలు 37.76 శాతం. అంటే 140 కోట్లకు పైగా పని దినాలు లభించాయి. దేశంలో ఎస్సీ, ఎస్టీ జనాభా 24.4 శాతం ఉంటే, జనాభా కంటే 13 శాతానికి పైగా అదనంగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్నారు. దళిత, గిరిజన ప్రజలకు గ్రామాల్లో ఉపాధి హామీ ఒక జీవనాధారం అయ్యింది. సబ్‌ప్లాన్ నిధులు జనాభా ప్రాతిపదికపై బడ్జెట్‌లో కేటాయింపులు చూపిస్తున్నారు. ఉపాధి హామీకి సబ్‌ప్లాన్ నిధులు మరలించాలంటే జనాభా ప్రాతిపదిక మీద 24.4 శాతమే ఇస్తారు. అదనమైన 13 శాతం పని దినాలకు వేతనాలు ఎక్కడి నుండి వస్తాయి? దేశంలో ఈ స్థితి ఉంటే చాలా రాష్ట్రాల్లో ఉపాధి హామీ పనులు 40 నుండి 60 శాతం వరకు దళితులు, గిరిజనులే చేస్తున్నారు. పంజాబ్‌లో జాబ్‌కార్డులు, ఉపాధి కూలీలు మొదలు ఉపాధి పనులు 60 శాతానికి పైగా ఒక్క దళితులే చేస్తున్నారు. అక్కడి జనాభా నిష్పత్తిలో నిధులు ఇస్తామని చెప్పినా పంజాబ్‌లో ఎస్సీ జనాభా 30 శాతం మాత్రమే. మిగిలిన 30 శాతం వేతనాల పరిస్థితి ఏమిటి? ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి పని దినాల్లో 33.38 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 28.5శాతం, తెలంగాణలో 40 శాతం ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. సబ్‌ప్లాన్ నిధుల నుండి వేతనాలు ఇవ్వడానికి అనేది పచ్చి బూటకం.

నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఉపాధి హామీని బలహీనపర్చడానికి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగిస్తున్నారు. కేటాయింపులు సగానికి తగ్గాయి. 2021–22 కేంద్ర బడ్జెట్‌లో గత ప్రభుత్వాలు కేటాయించినట్టు కనీసం 4 శాతం కేటాయిస్తే 1,44,000 వేల కోట్లకు తక్కువ కాకుండా ఉపాధి హామీకి బడ్జెట్ కేటాయింపులు జరగాలి. కానీ ఈ సంవత్సరం బిజెపి ప్రభుత్వం 71 వేల కోట్లే ఇచ్చింది. బడ్జెట్ తగ్గిపోవడంతోటే ఉపాధి పనుల కల్పనలో కూడా రాష్ట్ర ప్రభుత్వాలు సగం మందికే పనులు కల్పిస్తున్నారు. ఉపాధి హామీ నిధుల్లో 10 శాతానికి మించి మెటీరియల్‌కు ఖర్చు పెట్టకుండా గతంలో అమలైతే, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 40 శాతానికి మెటీరియల్‌ను వినియోగించుకోవడానికి అవకాశం ఇచ్చారు. దీంతో యంత్రాలు, కాంట్రాక్టర్లు, మనుషులు చేయలేని పనులను ఎంపిక చేయడం జరుగుతుంది. గతంలో ఉపాధి హామీ నిధులను దళిత, గిరిజనులకు ప్రభుత్వాలు వచ్చిన లేదా స్వంత భూముల అభివృద్ధికి ల్యాండ్ డెవలప్‌మెంట్ పేరుతో వేల కోట్లు వినియోగించాయి. స్వంత భూమిలో పని చేసుకోవడం వలన భూములు సాగులోకి తెచ్చుకున్నారు. బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, మెటీరియల్ కాంపొనెంట్‌ను 40 శాతానికి పెంచడం, ల్యాండ్ డెవలప్‌మెంట్ లేకపోవడంతో చట్టం యొక్క స్ఫూర్తికే బిజెపి తిలోదకాలిచ్చింది. ఇప్పుడు వామపక్ష ప్రభుత్వాలున్న రాష్ట్రాలు తప్ప... కేంద్రంతో పాటు, కాంగ్రెస్, బిజెపి, ప్రాంతీయ పార్టీలన్న తేడా లేకుండా ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నాయి. ఒకప్పుడు ఉపాధిలో అగ్రభాగాన ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడు ఆ ఒరవడి తగ్గింది. ఎ.పి లో గత సంవత్సరం 25.93 కోట్ల పని దినాలు, తెలంగాణలో 15.79 కోట్ల పని దినాలు లభించాయి. బిజెపి పాలక రాష్ట్రాల్లో ప్రారంభం నుండి ఉపాధి హామీపై శ్రద్ధ లేదు. ఉత్తరప్రదేశ్‌లో అయితే ప్రాణాళికాబద్దంగా ఉపాధి హామీని లేకుండా చేస్తున్నారు. 20 కోట్ల జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో 2.21 కోట్ల జాబ్‌కార్డులు, 3.12 కోట్ల ఉపాధి కూలీలను మాత్రమే నమోదు చేసారు. గత సంవత్సరం పనులు కల్పించడంలో కూడా రెండు తెలుగు రాష్ట్రాల్లో 41 కోట్ల పని దినాలు కల్పిస్తే యు.పి లో 39.47 కోట్లే ఇచ్చారు. యు.పి లో మూడున్నర కోట్ల మందికి పైగా దళితులున్నారు. 65 శాతానికి మించి దళితులకు గ్రామాల్లో జాబ్‌కార్డులు ఇవ్వడం లేదు. యు.పి లో సగం జనాభా కూడా లేని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 3 కోట్ల మందికి పైగా ఉపాధి కూలీలు ఉన్నారు. కేరళలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి కుటుంబానికి, వయోజనుడికి జాబ్‌కార్డులు ఇచ్చారు. త్రిపురలో వామపక్ష ప్రభుత్వం ఉన్నప్పుడు 70 శాతానికి పైగా ప్రజలకు జాబ్‌కార్డులు ఇవ్వడమే కాకుండా, ప్రతి దళిత, గిరిజనులకు ఉపాధి హామీని 100 రోజులకు తగ్గకుండా కల్పించారు.

ఉపాధి హామీ వల్ల వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు, ప్రత్యేకించి దళిత, గిరిజనులు, ఓబీసీ లకు కొన్ని పనిదినాలు దొరికాయి. రెండు, మూడు నెలలు ఆహారానికి ఇబ్బంది లేని పరిస్థితి ఏర్పడింది. కొంత కొనుగోలు శక్తి పెరిగింది. ప్రత్యేకించి గ్రామ పెత్తందారులపై పది ఇరవై రూపాయలకు ఆధారపడే పరిస్థితుల్లో మార్పు వచ్చింది. కొంత పరపతి ఏర్పడింది. వ్యవసాయంలో వేతనాల పెంపుపై బేరమాడే అవకాశం వచ్చింది. పేదల భూములు కొంతమేరకైనా సాగులోకి తెచ్చుకున్నారు. చట్ట స్ఫూర్తి సంపూర్ణంగా అమలైతే గ్రామీణ ప్రాంతాల్లోని పెత్తందారులు, ఆధిపత్య కులాలను ఎదిరించే అవకాశం గ్రామీణ పేదలకు వచ్చేది. గుడ్డిలో మెల్లగా అమలవుతున్న ఉపాధి చట్టం వల్ల కలిగే ఈ ప్రయోజనాలకు గ్రామీణ ధనిక వర్గానికి కంటగింపుగా ఉన్నది. ఈ చట్టాన్ని అమలు జరపకపోతే ప్రజల నుండి పూర్తిగా వెలివేయబడతామని, అలాగని చట్టాన్ని అమలు జరపడం ఏ కోశాన ఇష్టంలేని పెత్తందారులు, హిందూత్వవాదులు కలిసి ఉపాధి హామీ పీక నులమడానికే ఈ ప్రయత్నాలన్నీ.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అడ్వయిజరీ ఫైల్‌లో ఉన్న అంశాలు అమలైతే అందరికంటే నష్టపోయేది దళితులు, గిరిజనులే. సబ్‌ప్లాన్ పేరు చెప్పి, జనాభా ప్రాతిపదికన నిధులిచ్చి దళిత–గిరిజనులకు ఇప్పుడు పొందుతున్న పనులు సగానికి తగ్గిస్తారు. తద్వారా దళితులను పూర్వ స్థితికి, అంటే పెత్తందారులకు ఊడిగం చేసే స్థితికి నెట్టేస్తారు. ఎస్సీ, ఎస్టీల పేరు చెప్పి ఓబీసీ, బీసీలకు ఉపాధి హామీ పనులు లేకుండా చేస్తారు. దేశ వ్యాపితంగా 35 నుండి 40 శాతం పనులు ఓబీసీ, బీసీలు చేస్తున్నారు. భవిష్యత్‌లో వారికి అవకాశం లేకుండా ఈ చట్టాన్ని తలకిందులు చేస్తారు. దళిత, గిరిజనులను కులాల పేరుతో దేశమంతా గ్రూపులు ఏర్పాటు చేసి పని ప్రదేశాల్లో కుల వైషమ్యాలను పెంచుతారు. సమిష్టిగా చేసే ఉపాధి పని కుల ఘర్షణలకు కేంద్రమవుతుంది. దీనిని పెత్తందారులు అవకాశంగా వినియోగించుకుంటారు. కులాల పేరుతో ఏర్పడే గ్రూపులను గ్రామ పంచాయితీలు ఇష్టానుసారం పనులు ఇస్తారు. దళిత, గిరిజనులకు కఠినమైన పనులు, తక్కువ వేతనాలు పడేటట్లుగా ఈ ఆధిపత్య వర్గాలు ప్రయత్నిస్తాయి. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో ఇతర గ్రూపులకు వేతనాలు ఇచ్చి, దళిత, గిరిజనుల గ్రూపులకు వేతనాలు రాకపోవడంతో వీరిలో అలజడి మొదలైంది. ఇప్పటి వరకు గ్రూపుల వారీగా చేసే పనులను బట్టి వేతనాల్లో హెచ్చు తగ్గులున్నాయి. పూర్వ కాలంలో, ప్రస్తుతం కూడా కొన్ని ప్రాంతాల్లో దళితులకు, ఇతర కులాల కంటే తక్కువ వేతనాలు ఇచ్చిన నేపథ్యం మన దేశంలో ఉన్నది. ఆ స్థితి ఉపాధిలో పునరావృతం అవుతుంది. ఇప్పటి వరకు 50 శాతం ఉపాధి పనులను మహిళలు చేస్తున్నారు. కులాల విభజన వచ్చిన తర్వాత మహిళలు చేయలేని పనులను ప్రవేశపెట్టి వీరికి పనులు సగానికి సగం తగ్గిస్తారు. ఉపాధిలో గ్రామీణ శ్రేణులు ఐక్యంగా పని చేస్తున్నాయి. ఇప్పుడు పనులు, వేతనాలు, చెల్లింపులు, సౌకర్యాల్లో కులాల బీజాలు నిట్ట నిలువున చీలిపోతాయి.

# నెరవేరిన పేదవాడి సొంత ఇంటి కల జగనన్న ధ్యేయం ప్రజాక్షేమం

**మెగా గ్రౌండింగ్ హౌసింగ్ ద్వారా ప్రతి పేదవాడి మో ములో చిరునవ్వు:మొండితోక అరుణ్ కుమార్**



నందిగామజులై1ప్రజాపాలన:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రి వర్యులు వై.ఎస్.జగన్మోహన రెడ్డి ఆలోచనా విధా నంతో ప్రతి పేదవాడు రాష్ట్రంలో సుఖ సంతోషాలతో ఉ ండాలని కనీస అవసరాలు లో భాగంగా ప్రతి పేద వారికి గూడు ఉండాలనే సంకల్పంతో జగనన్న హౌ సింగ్ కాలనీ ద్వారా నేడు మెగా హౌసింగ్ గ్రౌండ్ ద్వా రా ప్రతి వ్యక్తి తన భూమికి శంకుస్థాపన కార్యక్రమా న్ని ఒక పండుగగా జరుపుకోవడం జరిగిందని వైఎ స్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారుఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని తన ఆనందాన్ని వెలిబుచ్చారు. పేదవాడికి నీడ కల్పించాలని తద్వా రా సమాజంలో పేద బడుగు బలహీన వర్గాలు ఉన్న త స్థాయిలో తీసుకురావడం కోసం కనీసం సమాజా నికి చేరువుగా ఉ ండటానికి ముఖ్యమంత్రి ఎంతో కృ షి చేస్తున్నారని ఆయన తెలి పారు. రాష్ట్రంలో ప్రతివ్య క్తి సంతోషంగా ఉండాల నే కాంక్షతో వాహన మిత్ర మొదలుకొని అమ్మ ఒడి వరకు 45 సంవత్సరాలు దా టిన ప్రతి మహిళకు భరోసా ఇవ్వడం ద్వారా వృద్ధా ప్యంలో ఉన్న వారిని ఆదుకునేందుకు వృద్ధాప్య పె న్షన్ ఇలా ఒక కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సం క్షేమ పథకాలు అందేలా ఆయన చేసిన కృషి చొరవ అభినందనీయం అని అన్నారుఈ హౌసింగ్ ద్వారా ప్రతి పేదవాడు సంతోషంతో సొంత ఇంటి కల నెరవే రినందుకు సంతోషంగా ఉంటారని ఆయన ఆకాంక్షిం చారు నేడు నందిగామ నియోజకవర్గంలో నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు కృషితో నియోజ కవర్గంలో లో గ్రౌండ్ హౌసింగ్ ద్వారా హౌసింగ్ మేళ ఉత్సవాలు జరుపుకోవడం ప్రతి పేద వాడు తనకు మంజూరు అయిన స్థలంలో శంకుస్థాప న జరుపుకోవటం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామం నేడు పండుగ వాతావరణం గా చేసుకుని ప్రజలంతా సంతోషాలతో ఉండటం ఆనందదాయకం అన్నారు. రాష్ట్రంలో జగనన్న పాలనలో పేద బడుగు బలహీన వర్గాలు సుఖ సంతోషాలతో ఉ న్నారని ఆయన అన్నా రుఅదే విషయం నేడు ఈ హౌసింగ్ ఉ త్సవాల ద్వా రా రూఢీ అయిందని ఆయన తెలిపారు.

# ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే వైయస్ జగన్ లక్ష్యం:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు

నందిగామజులై1ప్రజాపాలన:మెగా గ్రౌండింగ్ హౌసింగ్ మేళాలో భాగంగా జగనన్న ఇళ్ల నిర్మాణాలకునంది గామ నగర పంచాయతీ పరిధిలోని మునగచర్ల హౌ సింగ్ లేఅవుట్ లోని జగనన్న కాలనీ లో మెగా గ్రౌం డింగ్ హౌసింగ్ మేళా కార్యక్రమంలో భా గంగా శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావు జిల్లా జాయింట్ కలెక్టర్ మాధవి లత జగనన్న ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే డా"జగన్ మోహన్ రావుమాట్లాడు తూ ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకే సారి ఇంత పెద్ద ఎత్తున నిరుపేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఉచి తంగా ఇళ్ల స్థలాలు అందజేయడంతో పాటు వారు సొంత ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రభుత్వం తరపు న అన్ని సహాయ సహకారాలు అందించటం జరుగు తుందని తెలిపారు. అందులో భాగంగానే పట్టణం లో ని మునగచర్ల హౌసింగ్ లేఔట్ లో తొలిరోజు 450 ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారుల తో కలిసి సర్వమత ప్రార్థనలు నిర్వహించి శంకుస్థాపనలు చేయడం జరి గిందని ,జగనన్న కాలనీలలో ఇప్పటికే అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరి గిం దని ఇల్లు నిర్మించుకునే వారికి ఎటువంటి ఇబ్బందు లు కలగకుండా విద్యుత్ సరఫరా ,నీటి సరఫరా ,రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వాటితో పాటు ని త్యం వాలంటీర్లు ,సచివాలయ సిబ్బంది ,అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించడంతో పాటు వారి కి తోడుగా ఉండి అవసరమైన అన్ని సదుపాయాల ను కల్పించడం జరుగుతుందన్నారు నందిగామ ని యోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించడం జరిగిందని ,లబ్ధిదారు లు కూడా ముందుకు వచ్చి త్వరితగతిన ప్రభుత్వ సహకారంతో వారి ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసుకో వాలని సూచించారు ,లబ్ధిదారులకు అవసరమైన ఇ సుక, సిమెంటు ,ఐరన్, ఇటుకలు, తలుపులు ,కిటికీల వంటి వాటిని ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మ న్ ,వైస్ చైర్మన్ ,కమిషనర్ ,ఎమ్మార్వో ,ఎంపీడీవో ,హౌ సింగ్ అధికారులు ,రెవెన్యూ అధికారులు ,మున్సిపల్



అధికారులు ,వార్డు కౌన్సిల్ సభ్యులు ,వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాతో పెట్టుకుంటే తలలు పగులుతయ్ : చైనా వార్నింగ్

బీజింగ్,జులై 01, ప్రజాపాలన ప్రతినిధి: డ్రాగన్ దేశంలో కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. విదేశీ శక్తులు తమను బెదిరించే ప్రయత్నం చేసినా లేక అనుచితంగా ప్రవర్తించినా.. వారి తలలు పగులుతాయని ఆయన వార్నింగ్ ఇచ్చారు. బెదిరింపులకు భయపడే రోజులు పోయాయన్నారు. తయిమిన్ స్క్వేర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. పవిత్ర సందేశాలు పనిచేయవన్నారు. అమెరికాను టార్గెట్ చేస్తున్న రీతిలో చైనా అధ్యక్షుడు కఠినంగా ప్రసంగించారు. చైనా పట్టుదలను ఎవరూ తక్కువగా అంచనా వేయరాదు అని, దేశ సార్వభౌమత్వాన్ని, జాతి సమగ్రతను కాపాడుకునేందుకు చైనా ప్రజలు వెనుకడుగు వేయరన్నారు. తైవాన్ ఏకీకరణ విషయంలో తమల్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు.కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సంబరాల నేపథ్యంలో బీజింగ్ కళకళలాడింది. మిలిటరీ విమానాలతో ఫ్లై పాస్ట్ నిర్వహించారు. శతఘ్నులను పేలుస్తూ సెల్యూట్ నిర్వహించారు. దేశభక్తి గీతాలను ఆలపించారు. తయిమిన్ స్క్వేర్‌లో జరిగిన వేడుకలకు భారీ సంఖ్యలో జనం హాజరయ్యారు. మాస్క్‌లు లేకుండానే జనం కనిపించారు. దాదాపు గంట సేపు జీ జిన్‌పింగ్ ప్రసంగించారు. దేశాన్ని ఆధునీకరించడంలో తమ పార్టీ సాధించిన ఘనతను ఆయన వెల్లడించారు. దేశాభివృద్ధిలో పార్టీ కీలకంగా నిలిచిందన్నారు.కేవలం సోషలిజం మాత్రమే చైనాను రక్షిస్తుందని, సోషలిజం మాత్రమే చైనాను అభివృద్ధిపథంలో నడిపిస్తుందని ఆయన అన్నారు. చైనాపై బెదిరింపులను సాగనివ్వమని, తమపై ఎవరు వత్తిళ్లు తెచ్చినా.. వారికి సమాధానం చెబుతామని జీ జిన్‌పింగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడే ప్రయత్నం చేస్తే వారి తలలు రక్తం చిందేలా చేస్తామన్నారు. 140 కోట్ల మంది ప్రజల శక్తితో తయారైన గ్రేట్ వాల్ ఆఫ్ స్టీల్‌తో తుక్కుతుక్కు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. దేశ ప్రజలను మెచ్చుకున్న జిన్‌పింగ్.. వాళ్లు కొత్త ప్రపంచాన్ని సృష్టించినట్లు చెప్పారు. కానీ కమ్యూనిస్టు పార్టీ లేకుండా ఆ ప్రపంచాన్ని సృష్టించడం సాధ్యం అయ్యేది కాదన్నారు.

# సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

**ఘంటశాల, ప్రజాపాలన:**



పేదవాడి సొంతింటి కలను ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహనరెడ్డి సాకారం చేస్తున్నారనీ స్థానిక శాసన సభ్యులు సింహాద్రి రమేష్‌బాబు గురువారం పేర్కొన్నారు. నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఇళ్ళ స్థలం మంజూరు చేయటమే



కాకుండా మెరక చేసి పక్కా ఇల్లు నిర్మించి మౌళిక సదుపాయాలు కల్పిస్తోంది. మండల కేంద్రమైన ఘంటశాల మల్లంపల్లి రోడ్డులోని ఇళ్ళస్థలాల లేఅవుట్‌లలో మెగా గ్రౌండింగ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతోనే జగనన్న కాలనీలను నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన పేదవారికి ఇళ్ళస్థలంతోపాటు పక్కా గృహం నిర్మించటం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. గత 30 సం॥ నుంచి పేదలందరికీ ఇళ్ళు స్థలాలు ఇచ్చిన ముఖ్యమంత్రులు ఎవ్వరూ లేరనీ, ఇవేళ మన ముఖ్యమంత్రి వర్యులు వైయస్.జగన్మోహనరెడ్డి పేదవాడి సొంతింటి కలలను సాకారం చేశాడన్నారు. ఈ లేఅవుట్‌లలో 114 ఇళ్ళస్థలాలు ఇవ్వటం జరిగిందన్నారు. ముందుగా ఇళ్ళస్థలాలకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దివిమార్కెట్ యార్డు చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, ఘంటశాల ఏ.యం.సీ. చైర్మన్ తుమ్మల చంద్ర, దోమా పి.డి. వి.వి. సూర్యనారాయణ, తహశీల్దార్ టి. చంద్రశేఖర్ నాయుడు, యం.పి.డి.ఓ. కె.వి.సుబ్బారావు, ఈ.ఓ.పి.ఆర్డీ జి.కిషోర్, ఏ.యం.సీ. మాజీ చైర్మన్ తుమ్మల మురళీకృష్ణ, గృహనిర్మాణ డి.ఈ. భానోజీరావు, వై.సి.పి. నాయకులు దోనే వెంకటేశ్వరరావు, మూల్పూరి వెంకయ్య, విశ్రాంత గృహనిర్మాణ ఏ.ఈ. శంకర్రావు, ఏ.పి.ఓ. సురేష్‌బాబు, ఆర్.ఐ. పి.సుధాకర్, ఈ.ఓ. బి.ఆర్జునరావు, వి.ఆర్వో రాఘవలు, లబ్దిదారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలల విభజనను విరమించుకోవాలి:యుటిఎఫ్



గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:–రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్ 172 ప్రకారం మన గ్రామాల్లో 1 నుండి 5 తరగతుల వరకు కొనసాగుతున్న బడులు కనుమరుగయ్యే అవకాశం ఉందని యుటిఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షులు కె.సురేష్ కుమార్ అన్నారు....గురువారం స్థానిక మండల కేంద్రంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు:యస్.నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప మాట్లాడుతూ మన ఊరి బడిని మనం కాపాడుకుని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత పిలుపునిచ్చారు..రెండేళ్ల నుంచి మన ఊర్లలోని మనబడిలో చాలా మార్పులు వచ్చాయి.నాడు–నేడు పనులతో బడులు చూడముచ్చటగా మారాయని,విద్యా కానుకగా బడి సంచిలో పిల్లలకు కావల్సినవన్నీ ఇచ్చారు,బడికి పిల్లలు పంపుతున్నందుకు తల్లికి 15000 అమ్మ ఒడి కింద ఇచ్చారు.దీంతో బడుల్లో పిల్లల సంఖ్య చాలా గణనీయంగా పెరిగింది.. ఇప్పుడు ప్రభుత్వం ఎల్‌కెజి, యుకెజి చదువులు కూడా మనబడిలోకి తెస్తామంటుంది. దీంతో మనబడి మరింతగా బలపడుతుంది.కానీ మన బడి నుంచి 3,4,5 తరగతుల పిల్లల్ని దూరంగా ఉండే హైస్కూల్‌కు పంపుతామంటున్నారని అన్నారు.ఇప్పటిదాకా ఐదు తరగతులున్న మన ఉరి బడిలో 1,2 తరగతులు మాత్రమే ఉంచుతారు,మిగిలిన 3,4,5 తరగతులకు చెందిన పిల్లలు మనకు మూడు,ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండే బడికి వెళ్లి చూడవుకోవాలి. 8 సంవత్సరాల పిల్లలు వేరే బడికి,వేరే ఊరికి వెళ్లి చదువుకునే అవకాశం ఉందా అంటే లేదనే చెప్పాలి... కాబట్టి మన ఊరి బడి మన ఊరిలో లేకుండా పోతుందన్నారు.కావున మనమందరం కలిసి మన ఊరి బడి మన ఊరిలోని వుండేలాగునా...మన ఊరి బడిలోనే మన పిల్లలు చదువుకునేలా కాపాడుకొందాం...ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(%యూఖుఖీ%)ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలను నాశనం చేయడానికి పుట్టుకొచ్చిన 172 జీవో నంబరును రద్దు చేయాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు మరియు అనేక చైతన్య కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలియజేస్తూ ఇంతటితో ఆగకుండా 172 జీవో రద్దు అయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు...ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు బి. రాఘవేంద్ర,అక్బర్,చంద్రపాల్,పద్మ,నాయక్,నాగేశ్వరరావు, ప్రసాద్,రాజు,పావయ్య, అశోక్,దేవపాల్,రామచంద్ర,విజయ్ మొదలగువారు పాల్గొన్నారు...




# నున్నలో ఘనంగా మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళా

## ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారి చేతుల మీదుగా పేదల ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

### గ్రీన్ సిటీగా 'నున్న' జగనన్న కాలనీ: శ్రీ మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: నగర పరిధి నున్న వీఎంసీ లేఅవుట్ లో మెగా హౌసింగ్ గ్రౌండింగ్ కార్యక్రమం 1,468 మంది లబ్ధిదారుల భాగస్వామ్యంతో ఘనంగా జరిగింది. సర్వమత ప్రార్థనల నడుమ జరిగిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ప్రవీణ్ చంద్తో కలిసి ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు పాల్గొని ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల సాకారం కోసం కాలనీల పేరుతో ఏకంగా మినీ సిటీలనే నిర్మిస్తున్న ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహనరెడ్డి కృషిని కొనియాడారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా 31 లక్షల మంది పేద కుటుంబాలకు సొంతింటి స్థలం మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. అవినీతికి తావులేకుండా ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని శాచ్యురేషన్ పద్ధతిలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు చేరువ చేస్తుందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తుండటం మనందరికీ గర్వకారణమన్నారు. నాడు వైఎస్ నేడు జగనన్న ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. దివంగత ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో విజయవాడ నగరంలో 28వేల ఇళ్లను మంజూరు చేయగా జగన్మోహన్ రెడ్డి మరో నాలుగు అడుగులు ముందుకేసి లక్ష ఇళ్లను పేదలకు మంజూరు చేశారని శ్రీ మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. ఒక్క విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోనే 30వేల మంది నిరుపేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు కేటాయించామన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అక్షరాలా రూ. 270 కోట్లను వెచ్చించడం జరిగిందన్నారు. తెలుగుదేశం హయాంలో విజయవాడ నగరంలో 10వేల ఇళ్లను తాము కట్టలేమని కౌన్సిల్ లో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపడం టీడీపీ నాయకుల చేతగానితనానికి నిదర్శనమన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఉచితంగా స్థలం ఇవ్వడమే కాకుండా.. రూ. 1 లక్షా 80 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తోందన్నారు. అంతేకాకుండా లబ్ధిదారుని అవసరాన్ని బట్టి మరో రూ. 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు బ్యాంకర్ల నుంచి రుణాన్ని సమకూరుస్తుందని వెల్లడించారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమ ఆలస్యానికి కోర్టులలో తెలుగుదేశం నాయకులు వేసిన కేసులే కారణమని శ్రీ మల్లాది విష్ణు పేర్కొన్నారు. లేకుంటే తొలి ఏడాదిలోనే పేదలందరూ గృహ ప్రవేశాలు చేసుండేవారని వెల్లడించారు. జగన్మోహన్ రెడ్డి ఆలోచనల నుంచి పుట్టి ప్రజల మన్ననలు పొందిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని తమవేనని చెప్పుకోవడానికి తెలుగుదేశం నాయకులు సిగ్గుపడాలన్నారు. తెలుగుదేశం చేపట్టిన కార్యక్రమాలన్నీ అవినీతిమయం కనుకనే రాష్ట్ర ప్రజలు 2019 ఎన్నికల్లో ఘోరంగా ఓడించారని గుర్తుచేశారు. జన్మభూమి కమిటీల సభ్యులయితే ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చేశారని మండిపడ్డారు. కానీ జగనన్న పాలనలో గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా ప్రజలకు పథకాలను అందిస్తున్నామన్నారు.

గ్రీన్ సిటీగా 'నున్న' జగనన్న కాలనీ:

రాబోవు రోజుల్లో నున్న జగనన్న కాలనీని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని శ్రీ మల్లాది విష్ణు గారు అన్నారు. ఓవైపు గృహ నిర్మాణాలు జరుగుతుండగానే మరోవైపు యుద్ధ ప్రాతిపదికన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతామన్నారు. మొత్తంగా జగనన్న కాలనీలను మోడల్ సిటీలుగా తీర్చిదిద్దేలా కృషి చేస్తామన్నారు. సంక్రాంతిలోగా లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తి చేసుకునేందుకు.. అధికారులు, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం లేఅవుట్ లో విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలకు సబ్ కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, గౌరవ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు కి లబ్ధిదారులు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

రిటైర్డ్ హౌసింగ్ ఏఈకి చిరు సత్కారం

అనంతరం హౌసింగ్ ఏఈ బిట్రా వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే మల్లాది విష్ణు ప్రత్యేకంగా సన్మానించారు. నియోజకవర్గ ప్రజల సొంతింటి కల సాకారం కోసం ఆయన అందించిన సేవలను అభినందించారు. ఈ మెగా హౌసింగ్ గ్రౌండింగ్ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ కార్పొరేటర్లు, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ శ్రీమతి శారదాదేవి, సర్కిల్ %--% 2 ఈఈ శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ భూషణం, సర్కిల్-2 జోనల్ కమిషనర్ రాజు, హౌసింగ్ డీఈ రవికాంత్, ఏఈ వెంకటేశ్వర్లు, నార్త్ తహసీల్దార్ దుర్గాప్రసాద్ మరియు సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడుజులై1ప్రజా పాలన: చందర్లపాడు మండల పరిధిలోని తుర్లపాడు మరియు వెలది కొత్తపాలెం గ్రామాలలోని జగనన్న కాలనీలలో మెగా గ్రౌండింగ్ హౌసింగ్ మేళా కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యు లు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు లబ్ధిదా రులతో కలిసి జగనన్న ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన నిర్వహించారుఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పం చులు ,ఎమ్మార్వో, ఎంపీడీవో ,హౌసింగ్ అధికారులు ,గ్రామపంచాయతీ అధికారులు పార్టీ నాయకులు ,కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారి నిత్య అన్నదానమునకు రూ.51,116 విరాళం



పెనుగంచిప్రోలు 1జులై(ప్రజాపాలన) పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లొ చెరుకూరి శ్రీధర్ భార్య యమున తుమ్మ లపాలెం గ్రామం ప్రత్తిపాడు మండలం గుంటూరు జి ల్లాకు చెందిన వారు శ్రీ అమ్మవారి నిత్య అన్నదానము నకు రూ.51,116/– విరాళంగా వీరి కుమార్తె లాస్య శ్రీ,కుమారుడు శ్రీ నాగసాయి వెంకటకృష్ణ చేతుల మీ దగా ఆలయ అధికారులకు అందజేశారు,ఆలయ అ ధికారులు అమ్మవారి తీర్థఉపసాదాలు,చిత్ర పటం అం దించి ప్రత్యేక దర్శనం చేయించారు.

## చీరాల ఇంజనీరింగ్ కాలేజి నూతన ప్రిన్సిపాల్ గా, డా.పి. రవికుమార్

చీరాల(ఒంగోలు) : స్థానిక చీరాల ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ గా, డా.పి. రవికుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని విశ్వామిత్ర సెమినార్ హాల్ నందు స్వాగత ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల గ్రూప్ ఆఫ్ కాలేజిస్ సి.ఇ.ఒ. వలివేటి మురళీ కృష్ణ స్వాగతోపన్యాసం చేస్తూ , ఒక మంచి వ్యక్తిని, కార్యదక్షుడిని సి.ఇ.సి. ప్రిన్సిపాల్ గా నియమించడం, హర్షించదగ్గ విషయమని తెలిపారు. 30 సంవత్సరములకు పైగా అనుభవమున్న, డా.పి.రవికుమార్ గతంలో 12 సంవత్సరములు సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజిలో, గెయిట్ కాలేజీలో మరియు ఎ.యం.ఆర్. కాలేజీలో ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించివున్నారన్నారు. స్టాఫ్ మరియు యాజమాన్యం సహాయ సహకారలతో పిల్లల భవిష్యత్తు, ఘనంగా ఉండేట్లు విద్యా బోధన, ఉద్యోగశిక్షణ, క్రమశిక్షణ తదితర అంశాలపై దృష్టిపెడతానని ప్రిన్సిపాల్ డా. పి.రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వై.వేణుబాబు, ఆల్డస్ ఇంటెర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ డోలామణి, వివిధ విభాగాధిపతులు, కాలేజి బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొని నూతన ప్రిన్సిపాల్ కు శుభాకాంక్షలు తెలియచేసారు.



## మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీసులకు కోవీ సేఫ్ న్యూట్రిషన్ టాబ్లెట్లు పంపిణీ



నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని 4 పట్టణ పోలీస్ స్టేషన్ మరియు 11 మండల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న 500 మంది పోలీస్ సిబ్బంది మరియు డివిజన్ పరిధిలో 200 మంది హోమ్ గార్డ్ సిబ్బందికి "మా" పౌండేషన్ ఆధ్వర్యంలో 700 మంది పోలీసులకు " కోవీ సేఫ్" అనే లంగ్ న్యూట్రిషన్ టాబ్లెట్లను ఉచితంగా పంచడం జరిగింది అని ఆ సంస్థ నిర్వాహకులు మీడియాకు తెలిపారు. 15 లక్షల విలువ చేసే ట్యాబ్లెట్లను ఈ సందర్భంగా నరసరావుపేట డి.ఎస్.పి ఆధ్వర్యంలో పంచడం జరిగింది. ఈ సందర్భంగా మా ఫౌండేషన్ అధ్యక్షులు భరత్ రెడ్డి గారు మాట్లాడుతూ కరోనా సమయంలో మరియు అన్ని రకాల ఊపిరితిత్తులకు సంబంధించిన రోగాలతో పోరాడేందుకు ఈ న్యూట్రిషన్ టాబ్లెట్లు సహకరిస్తాయని తెలిపారు. ఈ సమయంలో ఫ్రంట్ లైన్ వారిపేరుగా పని చేస్తున్న పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు . 02- 07 - 2021 నరసరావుపేట లో లింగంగుంట్ల ఆసుపత్రి లో ఉచితమేగా క్యాంపు జరుగుతుందని భరత్ రెడ్డి తెలిపారు రేపు మిగిలిన అందరూ సిబ్బంది మరియు అందరికీ అందజేస్తున్నట్లు భరత్ రెడ్డి తెలిపారు. పేదల లో ఎవరికైనా కావాలంటే 9347879116,7997825379 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు. ఇప్పటివరకు కు జిల్లా పరిధిలోని అందరూ రోగులకు మరియూ అన్ని కోవిడ్ సెంటర్లో ఉచితంగా ఈ న్యూట్రిషనల్ టాబ్లెట్ లను అందజేసినట్లు భరత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు విప్పర్ల రెడ్డిపాలెం కు చెందిన భరత్ రెడ్డి ని నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,డిఎస్పీ మరియూ పలువురు పెద్దలు తమ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## అనారోగ్యంతో వైద్యం చేయించుకుంటున్న హెడ్ కా నిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జగ్గయ్యపేట పోలీసులు



జగ్గయ్యపేట1జులై(ప్రజాపాలన)చిలకల్లు పోలీస్ స్టేష న్ లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్-984 బి.ప్రసాద్ గత కొంతకాలంగా కరో నాతో పోరాడి కోలుకొని, అనంతరం పోస్ట్ కోవిడ్ తో తీవ్ర అనారోగ్య సమస్యలతో విజయవాడ క్యాపిటల్ హాస్పటల్ నందు వైద్య చికిత్స తీసుకుంటున్న ఆయ న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలనే సంక ల్పంతో జగ్గయ్యపేట సర్కిల్ పోలీస్ అధికారులు సి బ్బంది అందరూ కలిసి సేకరించిన 1,00,000/– మొ త్తాన్ని ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ ఎం రవీంద్రనాథ్ బాబు ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ , ఐపిఎస్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపిఎస్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారా యణ చేతుల మీదుగా ఆయన కుమారుడు రాజేష్ కు అందజేశారు,తండ్రి ఆరోగ్యం గురించి చింత పడవ ద్దని, మీ వెనకాల పోలీస్ శాఖ ఉందని ఏ సహాయం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, భయపడకుండా ధైర్యం గా ఉండమని తెలియజేశా రు,ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి ధర్మేంద్ర, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రమణ, జగ్గయ్యపేట ఇ న్స్పెక్టర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళా"



జగ్గయ్యపేటజులై1ప్రజాపాలన: పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల హౌసింగ్ లేఔట్ - 1 నందు "మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళా" కార్యక్రమంలో భా గంగా వైఎస్ఆర్ – జగనన్న కాలనీల్లో నూతనంగా ని ర్మిస్తున్న 247 ఇళ్ళ నిర్మాణ పనులకు గురువారం రా ష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సా మినేని ఉ దయభానుశంకుస్థాపన చేసినారు.ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు వై.ఎస్.జగన్మోహన్రెడ్డి ఆలోచనా వి ధానంతో ప్రతి పేదవాడు రాష్ట్రంలో సుఖ సంతోషా లతో ఉండాలని కనీస అవసరాలు లో భాగంగా ప్రతి పేదవారికి గూడు ఉండాలనే సంకల్పంతో జగనన్న హౌసింగ్ కాలనీ ద్వారా నేడు మెగా హౌసింగ్ గ్రౌండ్ ద్వారా ప్రతి వ్యక్తి తన భూమికి శంకుస్థాపన కార్యక్ర మాన్ని ఒక పండుగగా జరుపుకోవడం జరిగిందని అ భిప్రాయపడ్డారుపేదవాడికి నీడ కల్పించాలని తద్వా రా సమాజంలో పేద బడుగు బలహీన వర్గాలు ఉన్న త స్థాయిలో తీసుకురావడం కోసం కనీసం సమాజాని కి చేరువుగా ఉండటానికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ హౌసింగ్ ద్వారా ప్రతి పేదవాడు సంతోషంతో సొంత ఇంటి కల నెరవేరి నందుకు సంతోషంగా ఉంటారని ఆయన ఆకాంక్షిం చారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

రొంపిచర్ల, జులై 01, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో గురువారం డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో వైద్యసిబ్బంది ఒక్కరిఒక్కరు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్స్ డే కేకును వైద్యాధికారి డా.సుధాకర్ రెడ్డి కట్ చేశారు.ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగా విస్తరించిన కరోనా వైరస్ నివారణకు వైద్యులు వైద్యసిబ్బంది చేసిన సేవలు మరువలేనివని అన్నారు.వైద్యరంగములో కీర్తిగడించిన విశేషసేవలందించిన డా.పి.సి.రాయ్ జన్మించిన మరణించిన రోజు జులై 1 కావటం డాక్టర్స్ డే ప్రకటించటం జరిగిందని డా.సుధాకర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ చంద్రశేఖర్ హెల్త్ అసిస్టెంట్లు కిరణ్ కుమార్ రాము సురేష్ ఎఎన్ఎంలు ఆశాకార్యకర్తలు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పేదలకు ఇళ్ల నిర్మాణం చేస్తున్నాం





నరసరావుపేట, జులై 01, ప్రజాపాలన ప్రతినిధి: దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు లక్షల్లో ఇళ్ల నిర్మాణం చేస్తున్నామని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీ లావు కృష్ణదేవరాయలు అన్నారు గురువారం ఉప్పలపాడు వద్ద పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ కృష్ణదేవరాయలు నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారులు పాల్గొన్నారు.తొలిదశలో నిర్మించబోయే జగనన్న ఇళ్ల నిర్మాణం త్వరగా చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మెగా గ్రౌండింగ్ మేళాను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నరసరావుపేట పట్టణానికి సంబంధించి వినుకొండ రోడ్డులోని ఉప్పలపాడు గ్రామం వద్ద 108 ఎకరాల్లో వేసిన లేఅవుట్లో.. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అట్టహాసంగా శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ లేఅవుట్లో మొత్తం 4800ఇళ్లు నిర్మాణం జరుగుతుండగా ఈరోజు 2000ఇళ్లకు.. భూమి పూజలు, శంకుస్థాపనలు ఎంపీ, ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణదేవరాయల మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం చేస్తోందని, పేదవాని సొంతింటి కలను నెరవేర్చాలని సీఎం జగన్మోహన్రెడ్డి సంకల్పించారని అన్నారు. ఇళ్ల నిర్మాణం త్వరగా పట్టాలెక్కేలా.. ఈ నెల 1,3,4 తారీఖుల్లో రోజుకు లక్ష ఇళ్ల చొప్పున.. 3లక్షల ఇళ్ల నిర్మాణాలకు గ్రౌండింగ్ మేళా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎటువంటి అవాంతరాలకు తావు లేకుండా ఇళ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా అండగా ఉంటామని తెలిపారు

# పేదలకు ఇచ్చే ఇళ్ళు బాధ్యతగా నిర్మిస్తాం:ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





నరసరావుపేట, జులై 01, ప్రజాపాలన ప్రతినిధి: పేదలకు కట్టించిన ఇల్లు బాధ్యతగా నిర్మిస్తామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారునరసరావుపేట పట్టణానికి చెందిన “పేదలందరికి ఇళ్ళు – జగనన్న కాలనీలు” లబ్ధిదారులకు ఉప్పలపాడు సమీపంలోని 108 ఎకరాల భారీ లేఔట్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో నేడు దాదాపు 2000 మంది అక్క చెల్లెమ్మలు శంఖుస్థాపన కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1,3,4 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శంఖుస్థాపన కార్యక్రమంలో భాగంగా నేడు నరసరావుపేట పట్టణానికి చెందిన 108 ఎకరాల విస్తీర్ణంలో గల భారీ వెంచర్ నందు దాదాపు 2 వేల పై చిలుకు అక్క చెల్లెమ్మలు ఆనందోత్సాహాలతో శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. లింగంగుంట్ల, ఎస్ ఆర్ కె టి వద్ద గల వెంచెర్లలో సుమారు 250 మంది శంఖుస్థాపనలు నిర్వహించారు. అక్కచెల్లెమ్మలు కు స్థలం మాత్రమే ఇవ్వకుండా ఆ స్థలంలో ఇళ్లు కూడా నిర్మించడానికి అన్ని రకాల చర్యలు చేపట్టి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విదంగా ఒక చరిత్ర సృష్టించబోతున్నాం.ఈ వెంచర్ నందు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నాం. విద్యుత్ సరఫరా ఏర్పాటు చేస్తున్నాం, బోర్లు వేయిస్తున్నాం , నీళ్లు కూడా 50 నుండి 100 అడుగుల లోపునే అందుబాటులో ఉంటున్నాయి. ఈ నిర్మాణ ప్రక్రియ లో ఎటువంటి సమస్యలు ఎదురైన మీకు అండగా మేముంటామని హామీ ఇచ్చారు.ఏ సమస్య వచ్చినా అధికారులు, వార్డ్ ఇంచార్జి లు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు ఎవరి దృష్టికి తీసుకు వచ్చిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పుడు మొదలు పెట్టిన ఇళ్ళు ఒక సంవత్సరం లోపు పూర్తి చేయించి చూపిస్తాం. ఇప్పటికే 2200 మంది మేమే ఇళ్ళు కట్టుకుంటామని ముందుకు రావడం జరిగిందని మిగిలినవారు కూడా ముందుకు వచ్చి నిర్మాణం మొదలు పెడతారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన విదంగా 1,80,000 రూపాయలతో ఇళ్లు నిర్మిస్తాం. ప్రభుత్వం వారి ధరలకు సిమెంట్,ఇనుము,ఇటుక అందజేసి అతి తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం చేపడతామని తెలిపారు. బీజేపీ నాయకులు చవకబారు వ్యాఖ్యలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సొమ్ముతో జగన్మోహన్ రెడ్డి పేరు పెట్టుకుని ఇళ్ళ నిర్మాణం చేస్తున్నారు అని కానీ వాస్తవము వారు గమనించాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది రూ.1,50,000 మాత్రమే.కానీ ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కేవలం భూ సేకరణ కొరకు మాత్రమే 27 వేల కోట్లు ఖర్చు పెట్టింది.అదే విదంగా మౌళిక సదుపాయాలు, ప్రాధమిక అవసరాలు,రోడ్లు,విద్యత్ సరఫరా వంటి వాటికోసం కొన్ని వేల కోట్లు ఖర్చు పెడుతుంది.ఈ లెక్కన ఒక్కో ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 4 నుండి 5 లక్షల రూపాయలు ఖర్చుపెడుతుందని వారు గమనించాలి. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల ఇళ్ల నిర్మాణానికి 60 వేల కోట్ల మేర ఖర్చు చేస్తున్నాం అని తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరి ఇళ్ల పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రభుత్వం కాదని కింది స్థాయి అధికారి నుండి మంత్రుల వరకు ప్రతి ఒక్కరు నిర్మాణానికి బాధ్యతా యుతంగా పనిచేస్తున్నారని తెలిపారు.

# పేదవాడి సొంత ఇంటి కల వైసీపీ తోనే సాధ్యం - బీసీ సంక్షేమ సంఘం

# రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్, వైసీపీ కౌన్సిలర్ సూరగాని లక్ష్మి



చీరాల(ఒంగోలు) : పేదవాడి ఇంటి కల వైసీపీతోనే సాధ్యం అని, రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నవరత్నాలు పేరుతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం తో పాటుగా ఇంటి కల ను తమ ప్రభుత్వం నెరవేరుస్తుంది అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఐదవ వార్డు వైసీపీ కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటి నిర్మాణాలు శంకుస్థావన కార్యక్రమంలో భాగంగా, పట్టణంలోని ఐదవవార్డులో హౌసింగ్‌లోన్‌కు ఎంపికయిన లబ్ధిదారుడు చిలుకోటి వెంకటసుబ్బారావు, ఇంటి శంకుస్థాపన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలఅభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ న్నారన్నారు.. సొంత ఇంటి నిర్మాణం ప్రతి ఒక్కరి కల అని వాటిని నెరవేర్చే దిశలో ఇంటి స్థలాలను కేటాయించడంతో పాటు ప్రభుత్వమే ఇంటినిర్మాణాలకు హౌసింగ్‌లోను అందిస్తున్నది అన్నారు.అందులోభాగంగా హౌసింగ్‌లోన్ లబ్ధిదారుడు చిలుకోటిసుబ్బారావు తన సొంతఇంటిస్థలంలో ఇంటి నిర్మాణానికి రూ.1,80,000 అందజేస్తున్నదిన్నారు.తమ వార్డులో 33మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో ప్లానింగ్ విభాగ సిబ్బంది అరుణ, సానిటరీసెక్షన్ మమత, ఇంగినీరింగ్‌విభాగం నీలిమ, టౌన్‌ప్లానింగ్ అరుణ, హౌసింగ్‌విభాగం వర్క్ ఇన్స్పెక్టర్ వసంతకుమారి పలువురు పాల్గొన్నారు.

ఫోటోరైటప్(01 ఒజియల్ 02)దంపతులను సన్మానిస్తున్న ఉద్యోగస్తులు, కుటుంబ సభ్యులుతల్లిదండ్రులకు మించి, అందరి వాడిలా కనకలింగేశ్వరరావు ఆప్యాయత పంచారుచీరాల(ఒంగోలు) : సాంఘిక సంక్షేమ శాఖలో 38 సంవత్సరాల పాటు, వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తూ, వసతి గృహంలో ఉన్న విద్యార్థులలోతల్లి దండ్రులకు దూరం అయ్యామన్న బాధ కలగ కుండా, అభిమానాన్ని ఆప్యాయతలు పంచి అందరికీ గారపాటి కనకలింగేశ్వరరావు అలియాస్ యోహాను పాస్టర్ గా అందరికీ చిరపరిచితులు,ఆత్మబంధువు అయ్యారని, పలువురు వక్తలు ప్రశంసించారు. గారపాటి కనకలింగేశ్వరరావు పదవీ విరమణ సభ, స్థానిక రోటరీ క్లబ్ ఆవరణలో అత్యంత వైభవంగా జరిగింది.పేరుకు తగ్గట్టు కనక లింగేశ్వరరావు నిజంగా బంగారం లాంటి వాడేనని, నిజమైన కనకమని,నూతనంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేవారికి ఆదర్శప్రాయుడుగా నిలిచాడని [illegible] పేర్కొన్నారు.కనకలింగేశ్వరరావు,నిర్మల దంపతులను అత్యంతఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. [illegible] ఏఎస్‌డబ్ల్యూఓ.స్వరూపరాణి, వార్డెన్లు వై.శివకుమార్, జెడి కే ఫ్రాంక్లిన్, తేళ్ల సుబ్బారావు, సుందరరావు, వెంకటేశ్వర్లు, కె.రమేష్, టీ.ప్రభాకర్ రావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: ఎంఆర్ఓ

వేటపాలెం, జులై 1 (సత్యాగ్రహం): సుదీర్ఘ కాలం విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు వేటపాలెం తహశీల్దార్ కె ఎల్ మహేశ్వరరావు. బుధవారం సాయంత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆయన పదవి విరమణ సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కరణం వెంకటేష్, చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి చల్లా జనార్ధన్ పాల్గొన్నారు. ఈ సభకు ఎఎస్ఓ అయ్యుబ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ తన ప్రసంగం కొనసాగిస్తూ వేటపాలెం తహశీల్దార్ గా సుదీర్ఘ కాలం పనిచేయడం ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. అందరి సహకారంతో మండలాన్ని అభివృధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేశానన్నారు. మండలంలోని పేదవారికి నివాస స్థలాలు అందించామని, కరోనా కష్ట కాలంలో మెరుగైన వైద్య సహాయం అందించామన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ఒక అధికారిగా కాకుండా ప్రజలందరూ తమ బిడ్డలుగా చుశామన్నారు. రాగద్వేషాలకు లోను కాకుండా చట్టబద్ధంగా పనిచేశానని వెల్లడించారు. ఎంపిడివో కె నేతాజీ మాట్లాడుతూ దైవచింతన కలిగిన అధికారి అవ్వడం వల్ల ఎక్కువ మందికి సేవచేసారన్నారు. పని కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి చిరునవ్వుతో పలకరించే వారని దీంతో ప్రజలు పని పూర్తి అవుతుందనే భరోసాతో ఆనందంగా వెనుదిరిగే వారన్నారు. డిఎస్పీ శ్రీకాంత్ మాట్లడుతూ రిటైర్మెంట్ అనేది రెండవ మజిలీ లాంటిదన్నారు. సిఐ రోశయ్య మాట్లాడుతూ వేటపాలెం లాంటి మండలంలో 8 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పనిచేశారంటే రాష్ట్రంలో ఎక్కడైనా సునాయాసంగా పనిచేయగాలరన్నారు. సిడిపివో ఉమాదేవి మాట్లాడుతూ అంగన్వాడి స్కూల్ కి కావలసిన స్థలాలు అందించారని సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారి ఐ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ వ్యవసాయం అంటే ఎంతో మక్కువవున్న ఇలాంటి తహసిల్దార్ వద్ద పనిచేయడం ఎంతో ఆనందానిచ్చిందన్నారు. ఈ సందర్భంగా పలువురు తహశీల్దార్ ను దుష్యాలువా, పుల దండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బాలాజీ సౌజన్యంతో, చీరాలలో కృష్ణపట్నం ఆనందయ్య మందు పంపిణీ - సేవాగుణంలో తండ్రిని మించిన తనయుడు బాలాజీ



చీరాల(ఒంగోలు) : యడం.చినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సేవాగుణంలో తండ్రిని మించిన తనయునిలా యడం.బాలాజీ, చీరాల నియోజకవర్గ ప్రజలకు ఆనందయ్య మందు, అందుబాటులోకి తీసుకురావటం ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు.యడం చిన్న రోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, చీరాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యడం బాలాజీ సౌజన్యంతో, కృష్ణపట్నం అనందయ్య కరోనా నివారణ మందు పంపిణి చీరాలలో జరిగింది.స్వర్గీయ యడం.చినరోశయ్య సేవాతత్పరత, చీరాల నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలుసని, తండ్రి బాటలో నడుస్తూ, తండ్రి జ్ఞాపకార్థం యడంచినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కరోనామహమ్మారి నివారణకై, చీరాల ప్రజలకు ఆనందయ్య మందును, ఉచితంగా పంపిణీ చేయడం నిజంగా ప్రశంసనీయమని, బాలాజీ సేవలను, పలువురు అభినందించారు.ఆక్సిజన్ కొరతతో ఇబ్బంది పడుతున్న వారికి చేయవద్దని అందించేందుకు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ సైతం అందించేందుకు, ఫౌండేషన్ వారు ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ఫౌండేషన్ వైస్ చైర్మన్ గోపాలం లక్ష్మీ దీపక్, గుర్రం అనిల్ ఈ మందు ను పంపిణీ చేశారు. దశలవారీగా నియోజకవర్గ ప్రజలందరికీ ఈ మందు ను పంపిణీ చేస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. అలాగే కరోనా బాధితుల అవసరార్థం, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను కూడా సిద్ధంగా ఉంచామని, అవసరమైన వారు బాలాజి కార్యాలయంలో సంప్రదించి, తీసుకోవచ్చునని వారు వివరించారు.

## చెక్కులను పంపిణీ చేసిన వైకాపా యువనాయకులు కరణం.వెంకటేష్



వేటపాలెం(ఒంగోలు) : చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలం డ్వాక్రా సంఘాలకు, 1కోటి 25 లక్షలు రూపాయలు, ప్రభుత్వం వారు మంజూరు చేయగా, వివిధ సంఘాల వారికి చెక్కులను, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కరణం వెంకటేష్‌1 బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ మించాల సాంబశివరావు ,కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు,భతుల అనిల్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.













అనంతపురం, జులై 01, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా వైద్యశాల, గుత్తి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఘనంగా జరుపుకున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ)జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించి ఆనవాయితీ గా జరుపుకుంటుంది.బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని ఈ రోజును జరుపుకుంటారు. విపత్కర పరిస్థుతులలోప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులు మరియు ఆరోగ్య కార్యకర్తలందరికీ ఈ రోజు అంకితం చేయబడింది.%జూ౧×ణ%-19 మహమ్మారి దేశ వ్యాప్తంగా 800 మంది వైద్యులు మృత్యువాత పడ్డారు, లెక్కలేనంత మంది ఆరోగ్య కార్యకర్తలు చేసిన కృషి త్యాగాల గురించి మరోసారి జాతీయ వైద్యుల దినోత్సవం రోజునవారినిస్మరించుకొనిప్రజారోగ్యన్నిపటిష్టం చేయాలని డా బ్రహ్మా రెడ్డి సూచించారు.ప్రాణాలను కాపాడటానికి నిరంతరం కష్టపడుతున్న దేవదూతల కంటే వారు తక్కువ కాదు, అంటే వారి ప్రాణాలను పణంగా పెట్టడం.జాతీయ వైద్యుల దినోత్సవం ప్రజలందరిజీవితంలోని వైద్యులు, నర్సులు మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణులందరికీ వారు ప్రజల కోసం చేసిన సేవలన్నంటికీకృతజ్ఞతలు. ప్రజా ఆరోగ్యం అనారోగ్యం బారిన పడినప్పుడు పౌర సమాజం దానికి కాయ కల్ప చికిత్స చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా .ఎం సురేష్ బాబు తెలిపారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థను ప్రభుత్వం పటిష్టం చేసిఅందరికి ఆరోగ్యాన్ని సమకూర్చినప్పుడే ఉత్తమ పౌర సమాజం ఏర్పడుతుందనిఅభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం తక్షణమే వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేసి టీకాలను ఉచితంగా ఇవ్వాలనిజన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శ్రీ బి ఇస్మయిల్‌తెలిపారు. అనంతరండెబ్బై వసంతాలు పూర్తి చేసుకున్న డా వి బ్రహ్మా రెడ్డి ని గుత్తి కోట సంరక్షణ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు డా ఎం విరూపాక్ష రెడ్డి, ఇంజినీర్‌తాటికొండ సత్యనారాయణ, సంబంధ మూర్తి, లయన్ జిలాన్ ఖాన్, ప్రజా కళాకారులు రాందాసు, గౌతమ్ బుద్ధ సొసైటీ కార్యదర్శి బి చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు. డా బ్రహ్మారెడ్డి ప్రజా వైద్యశాల లో డాక్టర్ శాంతి ప్రియా, డా వెన్నపూస బ్రహ్మారెడ్డి, డాక్టర్ రోహినాథ్, డా లక్ష్మి లావణ్య, డా సందీప్, డా డార్విన్, డా బాషా తదితరులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## కాపు నేస్తానికి దరఖాస్తు చేసుకోవాలి: ఎంపిడివో

వేటపాలెం, జులై 1 (ప్రజాపాలన): వైఎస్ఆర్ కాపు నేస్తానికి జులై 7 లోపు నమోదు చేసుకోవాలని ఎంపిడివో కె నేతాజీ అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఓసి కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు సంబందించిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన మహిళలు తమ వాలంటీర్ ను సంప్రదించి సంబందిత సచివాలయాలలో దరఖాస్తు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఆధార్ ఈ కెవైసి తప్పనిసరి అన్నారు. అర్హులకు జులై 24న ఒక్కకరికి రూ. 15,000/- ఆర్థిక సహాయం అందుతుందన్నారు.



## మెగాస్టార్ మనవరాలు ప్రేయసినా? స్నేహితురాలా?



బాలీవుడ్ మెగాస్టార్ అమితాబచ్చన్ మనవరాలు నవ్య నవేలి సోషల్ మీడియాలో చాలా ఫేమస్. ఆమె సినిమా ల్లో నటిస్తుందనే వార్తలతో పాటు ఆమె బాలీవుడ్ యంగ్ హీరో మీజాన్ జాఫేరీ తో ప్రేమలో ఉన్నట్లుగా రెగ్యులర్ గా వార్తలు వస్తూనే ఉన్నాయి. మీజాన్ తండ్రి జావేద్ ఇటీవల ఒకానొక సందర్భంగా మాట్లాడుతూ నవ్య మరియు మీజాన్ లు మంచి స్నేహితులు మాత్రమే. అంతుకు మించి వారి మధ్య ఏమీ ఉండదు అన్నట్లుగా చెప్పుకొచ్చాడు. కాని ఆయన మాటలు కూడా పట్టించుకోకుండా మీడియా ఇద్దరి మధ్య ప్రేమ వ్యవహారం గురించి కుప్పలు తెప్పలుగా కథనాలు అల్లుతూనే వస్తున్నారు.జావేద్ మీజాన్ ఇటీవల ప్రేమ విషయమై స్పందించాడు. నవ్య నవేలితో తనకు ప్రేమ ఉన్నట్లుగా మీడియాలో వస్తున్న వార్తలను ఖండించాడు. నాకు ఆమె బెస్ట్ ఫ్రెండ్. నాకు మాత్రమే కాదు నా సోదరికి కూడా ఆమె మంచి స్నేహితురాలు. ఆమె గురించి మాట్లాడిన ప్రతి సారి నా గురించి మాట్లాడటం అన్యాయం. ఆమెకు అంటూ వ్యక్తిగత జీవితం ఉంటుంది. ఆమె ఫీలింగ్స్ ను అర్థం చేసుకుని మీడియా వారు ఇకపై అయినా పుకార్లను కట్టి పెట్టాలంటూ మీజాన్ విజ్ఞప్తి చేశాడు.మీడియాలో వస్తున్న పుకార్ల కారణంగా ఇద్దరం కూడా ఇబ్బంది పడుతున్నాం. మీడియాలో వస్తున్న వార్తలకు ఇంట్లో అడుగు పెట్టాలన్నా ఇబ్బందిగానే ఉంది. నా తల్లిదండ్రులు నా వైపు అదోరకంగా చూస్తున్నారు. ఏంటీ ఈ వార్తలు అన్నట్లుగా చూస్తున్న వారి చూపులకు నాకు ఇబ్బంది గా ఉంది. ఇకపై అయినా ఇలాంటి పుకార్లు తగ్గుతాయని ఆశిస్తున్నాను అంటూ ఆయన విజ్ఞప్తి చేశాడు.

## ఫైనల్ షెడ్యూల్ కోసం సెట్ లో అడుగుపెట్టిన 'శ్యామ్ సింగ రాయ్'



నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "శ్యామ్ సింగ రాయ్". ఇందులో ముగ్గురు అందమైన కథానాయికలు సాయి పల్లవి - కృతి శెట్టి - మడోన్నా సెబాస్టియన్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన నాని - సాయి పల్లవి ఫస్ట్ లుక్ విశేషంగా ఆకట్టుకున్నాయి. కలకత్తా బ్యాక్ డ్రాప్ లో పీరియాడికల్ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. తెలుగు ప్రేక్షకులకు సరికొత్త అనుభవాన్ని అందించేలా యునిక్ స్టోరీతో దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడని తెలుస్తోంది. కరోనా సెకండ్ వేవ్ పరిస్థితుల నేపథ్యంలో నిలిచిపోయిన ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో తిరిగి ప్రారంభమైంది.'శ్యామ్ సింగ రాయ్' కోసం కలకత్తా కాళీ మాత గుడితో సహా కొన్ని వీధులను గుర్తు చేసేలా దాదాపు 10 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకమైన సెట్ వేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఈ సెట్ ను ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్లా పునరుద్ధరించారు. ఈ సినిమాకు సంబంధించిన ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ ప్రస్తుతం ఈ సెట్ లోనే జరుగుతుంది. నాని పాల్గొంటున్న ఈ షూట్ లో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం ఓ పోస్టర్ ని విడుదల చేసింది. ఇందులో ఖాకీ దుస్తుల్లో ఉన్న నాని బ్యాక్ సైడ్ లుక్ కనిపిస్తోంది. అతని చుట్టూ ఉన్న జనాలు చేతుల్లో త్రిశూలాలు పట్టుకొని ఉన్నారు.కాగా 'శ్యామ్ సింగ రాయ్' చిత్రాన్ని నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. నాని కెరీర్లోనే భారీ బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కుతోంది. సత్యదేవ్ జంగా దీనికి కథ అందిస్తున్నారు. మెలోడీ సాంగ్స్ స్పెషలిస్ట్ మిక్కీ జె. మేయర్ సంగీతం సమకూరుస్తున్నారు. సాను జాన్ వర్గేష్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రవివర్మ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ చిత్రంలో జిషు సేన్ గుప్తా - రాహుల్ రవీంద్రన్ - మురళీ శర్మ - అభినవ్ గోమటం - లీలా శాంసన్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఆగస్టులోనే 'డి అండ్ డి': శ్రీను వైట్ల




జంధ్యాల .. ఈవీవీ తరువాత ఆ స్థాయిలో ప్రేక్షకులను నవ్వించింది శ్రీను వైట్లనే అని చెప్పాలి. యాక్షన్ తో పాటు కామెడీని కలిపి ఆయన అందించిన తీరు ప్రేక్షకులకు విపరీతంగా నచ్చేసింది. శ్రీను వైట్ల సినిమాల్లో కామెడీ ఎపిసోడ్లు హైలైట్ గా నిలిచేవి. అంతగా ఆయనకి కామెడీపై పట్టుంది. అలాంటి శ్రీను వైట్లకి కొంతకాలంగా పరాజయాలు ఎదురవుతూ వచ్చాయి. దాంతో సహజంగానే ఆయన జోరు తగ్గుతూ వచ్చింది. తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ తన సినిమా విషయాలను ముచ్చటించారు.' 'నాకు గ్యాప్ వచ్చిందని అనుకుంటున్నారు .. కానీ అందులో నిజం లేదు. కరోనా కారణంగానే వెంటనే నేను సెట్స్ పైకి వెళ్లలేకపోయాను. 'డి అండ్ డి' కాకుండా ఈ లాక్ డౌన్ సమయంలో మరో రెండు స్క్రిప్టులను కూడా రెడీ చేసుకున్నాను. ఈ సినిమాలకి నిర్మాతలు కూడా సిద్ధంగానే ఉన్నారు. ముందుగా అనుకున్న ప్రకారమే అయితే ఈ నెలలోనే 'డి అండ్ డి' సెట్స్ పైకి వెళ్లవలసి ఉంది. కానీ వచ్చేనెల 2వ వారం తరువాత పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి. మంచు విష్ణుతో ఈ సినిమా ఉంటుంది.'ఢీ' సినిమా పూర్తిస్థాయి వినోదభరితం చిత్రం. 'డి అండ్ డి' సినిమా అంతకు మించిన ఎంటర్టైన్ మెంట్ ను ఇస్తుంది. అందుకనే 'డబుల్ డోస్' అనే క్యాప్షన్ పెటాము. ఈ సినిమా తరువాత పెద్ద గ్యాప్ లేకుండానే మిగతా రెండు సినిమా లు ఉంటా యి. ఆ కథలను బట్టి ఏ హీరో సెట్ అవుతాడనేది చూసి ఆ హీరోలను సంప్రదిస్తాను. ఈ మూడు కథలు కూడా నాన్ స్టాప్ గా నవ్వించేవే. గతంలో నా నుంచి ప్రేక్షకులు ఎలాంటి సినిమాలు కోరుకునేవారో అలాగే ఈ సినిమాలు ఉంటాయి" అని చెప్పుకొచ్చారు.

## యంగ్ హీరో సీక్వెల్స్ కోసం ఫ్యాన్స్ వెయిటింగ్



యంగ్ ట్యాలెంటెడ్ హీరో అడవి శేష్ మేజర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దంగా ఉన్నాడు. ఆ సినిమా కరోనా కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. కరోనా కారణంగా మూత పడ్డ థియేటర్లు పూర్తి స్థాయిలో ప్రారంభం అయిన వెంటనే విడుదల చేయాలని మేకర్స్ వెయిట్ చేస్తున్నారు. సెకండ్ వేవ్ కారణంగా షూటింగ్ లకు బ్రేక్ ఇచ్చిన అడవి శేష్ మళ్లీ ఎప్పుడెప్పుడు షూటింగ్ లను మొదలు పెడతాడా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రెండు సీక్వెల్స్ ను అడవి శేష్ అనౌన్స్ చేశాడు. ఆ సీక్వెల్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఉన్నారు. గూఢచారి 2 మరియు హిట్ 2 లను ఈయన చేయాల్సి ఉంది. ఆ సినిమా షూటింగ్ లు అతి త్వరలోనే పట్టాలెక్కబోతున్నాయి.యూఎస్ లో ఉన్న అడవి శేష్ ఎప్పుడెప్పుడు తిరిగి వచ్చి ఈ సినిమా లను మొదలు పెడతాడా అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు కూడా వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమాలు మాత్రమే కాకుండా మరి కొన్ని సినిమా లు కూడా చర్చల దశలో ఉన్నాయి. కరోనా సెకండ్ వేవ్ ప్రభావం తగ్గిన కారణంగా వెంటనే షూటింగ్ లను మొదలు పెట్టిన యంగ్ హీరోలు చకచక పూర్తి చేస్తున్నారు. కాని అడవి శేష్ నుండి ఇంకా ఎలాంటి అప్ డేట్ లేక పోవడంతో అభిమానులు ఒకింత నిరుత్సాహంతో ఉన్నారు.అడవి శేష్ గతంలో చేసిన గూఢచారి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో సీక్వెల్ ను ప్లాన్ చేశాడు. స్వతహాగా రచయిత అయిన అడవి శేష్ కథల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. రొమాంటిక్ కమ్ లవ్ ఎంటర్ టైనర్ సినిమాల జోలికి వెళ్లకుండా కేవలం థ్రిల్లర్.. యాక్షన్ సినిమాలను మాత్రమే చేస్తున్న అడవి శేషు వచ్చే ఏడాది కనీసం రెండు మూడు సినిమాలతో అయినా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నాడు.



## అవికా చేతిలో అరడజను సినిమాలు!

తెరపై హీరోయిన్ గా కనిపించే అవకాశం రావడమే గొప్ప విషయం .. తొలి ప్రయత్నంలోనే సక్సెస్ పడటం మరింత కష్టమైన విషయం. అయితే అవికా గోర్ విషయంలో ఇవి చాలా తేలికగా జరిగిపోయాయి. ముద్దుగా .. ముద్దబంతిలా తెరపై విరిసిన ఈ అమ్మాయిని చూసి కుర్రాళ్లంతా ముచ్చటపడ్డారు .. కాలంలో ముచ్చట్లు చెప్పుకున్నారు. కనుబొమల కలయిక .. బొద్దుగా అనిపించే నిండుదనం ఆమెలో ప్రత్యేకమైన ఆకర్షణ. అలాంటి ఈ అమ్మాయి నవ్వితే చాలు .. ఇంద్రధనుస్సు ఇళ్లకు దిగివచ్చినట్టుగా కుర్రాళ్లు ఫీలయ్యారు.అలాంటి అవికా వరుసగా సినిమాలు సక్సెస్ అవుతుండగా .. అవకాశాలు డోర్ బెల్ కొడుతూ ఉండగా చెప్పాపెట్టకుండా వెళ్లిపోయింది. ఆ సమయంలో అవకాశాలు ఆమెను వెదుకుతూ వెళ్లినా పెద్దగా ఆసక్తి చూపలేదనే టాక్ వచ్చింది. ఈలోగా తెలుగు తెరకి కుర్రపిల్లలు చాలామందినే పరిచయం అయ్యారు. వాళ్లలో కొంతమంది చాలా దూరం వెళ్లిపోయారు కూడా. ఇలాంటి పరిస్థితుల్లో అవికా మళ్లీ తిరిగొచ్చింది. తాను వదిలేసిన ప్లేస్ ఎక్కడుందో చూసుకుని .. అక్కడి నుంచి మళ్లీ మొదలుపెడదామని అనుకుంది.సిటీ బస్సు సీట్లో వేసిన కర్చీఫ్ అయినా బస్సు ఎక్కేవరకూ ఉంటుందేమోగానీ సినిమా ఫీల్డ్ లో వదిలేసిన ప్లేస్ ఉంటుందా? అది గ్రహించిన ఈ అమ్మాయి వచ్చిన అవకాశాలను వరసగా ఒప్పుకుంటూ వెళుతోంది. నిన్న ఈ అమ్మాయి పుట్టినరోజు సందర్భంగా జరిగిన సందడి చూస్తే చేతిలో ఓ అరడజను సినిమాలు ఉన్నాయనే విషయం అర్థమవుతోంది. వాటిలో గట్టిగా నిలబడే సినిమాలు .. గుర్తుపెట్టుకునే పాత్రలు ఏవనేది ఆమెకే తెలియాలి. చాలా స్లిమ్ గా మారిపోయానని అవికా అనుకుంటుందేమోగానీ ప్రేక్షకులు మాత్రం మునుపటి అవికాను చూడాలనే కోరుకుంటున్నారు.


ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపోందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

ఆశయాలు

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
3. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతా కులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తీ, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
4. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
5. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
6. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
7. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
8 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
9. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
10. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
11. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
12. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
13. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
14. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
15. భూమిలేని ముస్లింలకు, కిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
16. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
17. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
18. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
19. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
20. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు

ఆంధ్రప్రదేశ్
డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
సమ్మి అప్పారావు 9440137451
అమిరిశెట్టి శ్రీధర్ 9491664469
దేవి 9394668555
యం. కమలాకర్ రావు, 9393921011
సాంటి నాగరాజు, 9959488555
కె. హనుమంత్‌రావు ముదిరాజ్ 9392004473
అనుశ్చచంద్ర ప్రసాద్ 7989747376

తెలంగాణ
మల్లెల రామనాథం, 9346939481
అరెపల్లి రాజేందర్, 9440918371
డా॥ గుండు కిష్టయ్య ముదిరాజ్, 9948335870
నాగుల శ్రీనివాస్ యాదవ్, 9849170810
లాల్ కృష్ణ ప్రసాద్, 9949479292
రమ్య కురుమ,
ఉప్పు సత్యనారాయణ, 8688300704
డి. గోవర్ధన్, 9963300551

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ 8008840506
గుంజి నరసింహా రావు 7995914086
దూలపల్లి వాణి 8019033885
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
జై భీమ్... జై ఫూలే... జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com